
ధర్మంచండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 229 | ది. 16-11-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

గత ప్రభుత్వ అప్పులు, తప్పులే రాష్ట్రానికి శాపం

- అడ్డగోలు దోపిడీ కోసం వ్యవస్థలను సర్వనాశనం చేశారు
- స్కాముల కోసమే స్కీములు అమలు చేశారు
- ఇప్పటికి తేలింది రూ.9,74,556 కోట్ల అప్పులు...తవ్వితే ఇంకెంత ఉంటాయో?
- 1995 నాటి ప్రభుత్వంలో కూడా ఇంతటి దారుణ పరిస్థితులు లేవు
- సమస్యలు అధిగమించి ఒక్కో ఇటుకా పేర్చుతూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం
- రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని చెప్పడం లేదు
- అసమర్థపాలనలో ప్రజల తలసరి ఆదాయం తగ్గింది...తలసరి ఖర్చు పెరిగింది
- సూపర్-6 హామీలతో పాటు అదనంగా మరిన్ని పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తాం
- సోషల్ మీడియా సైకోల కట్టడికి ప్రత్యేక చట్టం
- గత ప్రభుత్వ అప్పులు, విధ్వంసంపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సుధీర్ఘప్రసంగం

శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి,నవంబర్ 15 (వార్తాప్రభ) : 'గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, పాపాలు, నేరాలే రాష్ట్రానికి శాపంగా మారాయి. అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజా సపంద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాముల కోసమే స్కీములు పెట్టి చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని దోచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చాలంటే మరింత శ్రద్ధ పెట్టాల్సి ఉంది. రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని అనుకోవడం లేదు. ఒక్కో ఇటుకా పేర్చుతూ ముందుకెళ్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో వెలికితీశాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అప్పులు, గత ప్రభుత్వ తప్పులు, నేరాలు, విధ్వంసంపై సభలో సీఎం వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...

ప్రజల నమ్మకాన్ని నూటికి నూరు శాతం నిలబెడదాం..

'ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే..వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది...ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్ తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. 1995లో సీఎం అవ్వకముందు యేడాది పాటు ఆర్థిక శాఖా మంత్రిగా చేశాను. ఆనాడు కూడా ఇప్పుడున్న పరిస్థితులు లేవు. నాడు కూడా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. సవాల్ గా తీసుకుని పాలన కొత్తపుంతలు తొక్కించాం. 1995 నాటి పాలన ఒక మోడల్. కష్టాల నుండి బయటకు తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి గట్టి పునాది వేసి ముందుకెళ్లాం. 2014లో విభజన జరిగిన తీరు మనమంతా చూశాం. రాష్ట్రానికి ఆదాయం లేదు, కనీసం పెన్షన్లు...జీతాలు వస్తాయా అని భయపడిన రోజులు ఉన్నాయి. 2014లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ప్రజల సహకారంతో, అనుభవంతో సమర్థవంతంగా పని చేశాం. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. విభజనతో రాజధాని లేని పరిస్థితి ఏర్పడింది. 33 వేల ఎకరాలను 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 72 శాతం మేర పోలవరాన్ని పూర్తి చేశాం...టీడీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చి ఉంటే 2021 నాటికే పూర్తయ్యేది. 13.5 శాతం గ్రోత్ రేట్ సాధించాం. పెట్టుబడులు, పథకాలు, పాలసీలతో దేశ దృష్టిని ఆకర్షించాం. కానీ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విధ్వంసం చేశారు. ఆ విధ్వంస పరిస్థితులు అర్థం చేసుకోవడానికే నాలుగైదు నెలల సమయం పట్టింది. కనీసం ఒక్క శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేయకపోవడమే కాకుండా కాగ్ కు కూడా లెక్కలు ఇవ్వలేదు. ఆడిటింగ్ చేయించకుండా ఇష్టానుసారంగా చేశారు. రాష్ట్రంలో విభజన వల్ల జరిగిన నష్టం కంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ జరిగింది. విధ్వంసం, అరాచకాలు, అసమర్థ, చీకటి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కివెళ్లేలా చేశారు. రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బతీశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసి ప్రజల పక్షాన నిలబడ్డాం.

ఐఐటీ మద్రాసుతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

- అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో 8 విభాగాల ఒప్పందం

అమరావతి,నవంబర్ 15 (వార్తాప్రభ) : అమరావతిని అంతర్జాతీయస్థాయి నగరం తీర్చిదిద్దడంతోపాటు వివిధ రంగాల్లో అధునాతన సాంకేతికత, పరిశోధనల ఫలాలను ఎపి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు దేశంలోనే పేరెన్నిగన్న రీసెర్చి ఇనిస్టిట్యూట్ అయిన ఐఐటి మద్రాసుతో ఎపి ప్రభుత్వం పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, అత్యాధునిక పరిశోధనలు నిర్వహించడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే సామాజిక సంబంధిత కార్యకలాపాల్లో ఎపి ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఐఐటి మద్రాసు నిర్ణయించింది. ఐఐటిఎం ప్రతినిధులతో ఈరోజు ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో ఈ మేరకు జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. సాయంత్రం మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఐఐటి మద్రాసు, ఎపి ప్రభుత్వ ప్రతినిధుల నడుమ కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, మండుపల్లి రాంప్రసాదర్ రెడ్డి, బిసి జనార్దన్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కృతికాశుక్లా, విజయరామరాజు, యువరాజ్, కన్నబాబు, ఐఐటి మద్రాసు డైరక్టర్ ప్రొఫెసర్ విజినాథన్ కామకోటి, డీన్ ఆఫ్ ప్లానింగ్ రామానుజం సారధి, ఎంజె శంకర్ రామన్ (సిఇఓ, ఐఐటిఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్), ప్రొఫెసర్ మహేష్ పంచాగ్నుల (మాజీ డీన్, ఐఐటిఎం కార్పొరేట్ రిలేషన్స్), ప్రొఫెసర్ రవీంద్రన్ (హెడ్, సెంటర్ ఫర్ రెస్పాన్సిబిల్ ఎఐ), రాజేష్ (ఐఐటిఎం అల్యూమినస్), చెన్నయ్ సిఎంఒ అధికారి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్ గా జీవీ రెడ్డి

- ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్
- గ్రామీణ ప్రాంతాలకు ఏపీఎస్ఎఫ్ఎల్ ను చేరువ చేస్తాం
- రెండేళ్లలో 50 లక్షల కేబుల్ కనెక్షన్లకు పెంచుతాం
- ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి

విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గా జీవీ రెడ్డి ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 3వ అంతస్తు లో ఏపీఎస్ఎఫ్ఎల్ ఆఫీసులో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ కనెక్షన్లను రెండేళ్ల కాలంలో యాభై లక్షలకు పెంచుతామన్నారు. నాకు చైర్మన్ గా అవకాశం కల్పించిన పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురంధేశ్వరి లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 2014లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి ఫైబర్ నెట్ ను ప్రారంభించారన్నారు. ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక ఏపీఎస్ ఎఫ్ఎల్ అని అన్నారు. ఇప్పటి వరకు ఆరు లక్షల కేబుల్ కనెక్ష న్లు మాత్రమే ఉన్నాయన్నారు. వీలైనంత వరకు క్వాలిటీ సర్వీస్ లు ఇచ్చి ప్రజల ఆదరణ పొందుతామన్నారు. ప్రైవేట్ కంపెనీ సర్వీస్ ప్రొవైడర్లకు పోటీగా ప్రజలకు సర్వీస్ లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం లో ఏం జరిగింది, ఏం చేశారనే అంశాల పై త్వరలోనే ఆధారాలతో మాట్లాడతానన్నారు. ఎపి ఫైబర్ నెట్ ను ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇంటర్ నెట్, ఫోన్, కేబుల్ పూర్తి క్వాలిటీ తో అందిస్తామన్నారు. నేడు వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది సహజంగా మారి పోయిన తరుణంలో నెట్ కనెక్షన్ అందరికీ ఆవశ్యకమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఈ సేవలు అందాల్సిన అవసరం ఉందన్నారు. 2014 లో ప్రారంభ సమయంలో బాగా కనెక్షన్లు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల చాలా మంది ప్రైవేటు సంస్థ లకు కనెక్షన్ల కోసం మళ్లారన్నారు. మళ్లీ పూర్తి క్వాలిటీ తో ప్రసారాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. యాభై లక్షల కనెక్షన్లు రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో అక్రమాల పై అధ్యయనం చేసిన తరువాత స్పందిస్తానన్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రసారాలు అందచడం పైనే ప్రస్తుతం మా ఆలోచనలు, ప్రణాళికలు ఉన్నాయన్నారు. చైర్మన్ ను అభినందించిన వారిలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, గాలి భానుప్రకాష్, బీఎన్ విజయ్ కుమార్, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, కొండ్రు మరళీ మోహన్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పాతూరి నాగభూషణం తదితరులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వం హయాంలో గిరిజనులకు మహర్దశ

- వచ్చే అయిదేళ్లలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.
- గిరిజన గ్రామాలను రహదారులతో అనుసంధానం.
- కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకునేలా గిరిజనులకు ప్రోత్సాహం.
- గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు
- భగవాన్ బిర్సా ముండా జీవితం భావితరాలకు ఆదర్శం
- కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు మహర్దశ అని.. వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాలు-2024ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నేతలు తదితరులతో కలిసి శుక్రవారం విజయవాడలోని తుమ్మల పల్లి కళాక్షేత్రంలో ప్రారంభించారు. గిరిజనుల సంప్రదాయ నృత్యం థింసాతో అతిథులకు గిరిజన మహిళలు స్వాగతం పలికిన అనంతరం.. గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండాతో పాటు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీహార్‌లోని జమూయ్‌లో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో దేశ ప్రధాని ఇచ్చిన సందేశాన్ని వర్చువల్‌గా తిలకించిన అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక వీరునిగానే కాకుండా న్యాయం, సమానత్వం కోసం పోరాడిన బిర్సా ముండా వంటివారి జీవితం ఆదర్శప్రాయమని.. వారి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. అవమానాలను అణగదొక్కుకొని, ఆత్మాభిమానాన్ని అలంకరించుకొని బిర్సా ముండా స్వేచ్ఛకోసం పోరాడి.. ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల కృషిని స్మరించుకునేందుకు, మన సాంస్కృతిక వారసత్వాన్ని, జాతీయ గౌరవ పరిరక్షణకు ప్రధాని 2021లో బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15ను జనజాతీయ గౌరవ దివస్-గిరిజన స్వాభిమాన ఉత్సవాలను ప్రకటించడం జరిగిందన్నారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద నేడు ప్రధానమంత్రి దాదాపు రూ. 6 వేల కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి సంబంధించి 50 మల్టీ పర్పస్ కేంద్రాలను రూ. 30 కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. 100మందికి పైబడిన జనాభా ఉన్న గిరిజన గ్రామాలన్నింటినీ రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందని.. ప్రతి గిరిజన గ్రామానికి పక్కా ఇళ్లు, తాగునీటి కుళాయిలు, అంగన్వాడీ కేంద్రాలు, సౌర విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రధాని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రు ల సారథ్యంలో గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని.. అరకు కాఫీకి ముఖ్యమంత్రి కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు లభించిందని.. వివిధ గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ వాటికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి,నవంబర్ 15 (వార్తాప్రభ) : టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం లభించిందని, వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల కురుబ కార్పొరేషన్ చైర్మన్ నియమితులైన మాన్వి దేవేంద్రప్ప, కళింగ కార్పొరేషన్ రోణింకి కృష్ణనాయుడుతో పాటు ఎమ్మెల్యే బగ్గ రమణవ-ర్థి... వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో మంత్రి కార్యాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ల చైర్మన్లగా నియమితులైన రోణింకి కృష్ణనాయుడు, మాన్వి దేవేంద్రప్పను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు అన్న ఎన్టీఆర్ రాజ్యాధికారంలో భాగస్వామం చేశారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీల రాజ్యధికారం కల్పించడమే కాకుండా ఆర్థిక అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్ లో రూ.39 వేల కోట్లను బీసీల కోసం కేటాయించారన్నారు. 2014-19లో అమలు చేసిన పథకాలను పున: ప్రారంభించడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ నెల 18న అనంతపురంలో జరగనున్న భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతి కార్యక్రమంలో భారీ సంఖ్యలో తరలిరావాలని కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పకు మంత్రి సవిత సూచించారు.

పేరు మార్చుకొనడమైనది

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి టౌన్, క్రిష్టియన్‌పేట, డోరు నెం. 12-11/1రు కావురస్తుడు కోట ఆశీర్వాదం గారి కుమారుడు కోట నాగభూషణం అనే నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా కుమారుడైన కోట నాని అని పిలువబడే కోట పాల్ జీవన్ పేరును యిప్పటి నుండి కోట పాల్ జీవన్‌గా పిలుచుటకుగాని అన్ని రికార్డులలో మార్చుకొనుచున్నాము. యీ విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నయెడల నాకు వారం రోజులలోపుగా లిఖితపూర్వకంగా తెలియపరచ వలెను. గడువు అనంతరం వచ్చు ఆక్షేపణలు చెల్లనేరవని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

కోట నాగభూషణం
డోరు నెం.12-11/1, క్రిష్టియన్‌పేట,
తాడేపల్లి టౌన్, గుంటూరు జిల్లా.
సెల్ నెం.7893877717

హైదరాబాదులో మరో మెగా టోర్నమెంట్

- ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ కు ఆదిత్యం ఇవ్వబోతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ
- గచ్చిబౌలి స్టేడియం లో ఘనంగా ఏర్పాట్లు
- సీఎం రేవంత్ ప్రోత్సాహంతో మరిన్ని క్రీడాభివృద్ధి కార్యక్రమాలు

హైదరాబాద్, నవంబర్ 15 (వార్తాప్రభ) : మరో మెగా టోర్నమెంట్ కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వబోతుంది ఇందుకు గచ్చిబౌలి స్టేడియం వేదిక కానుంది. నవంబర్ 18న సోమవారం జిఎంసిబి స్టేడియం, గచ్చిబౌలిలో ఇండియా మలేషియా జట్ల మధ్య ఫీఫా ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ముమ్మరంగా పూర్తి చేస్తోంది. మొన్న అక్టోబర్ 3, 6,9 వ తేదీల్లో ఇండియా సిరియా మారిషస్ జట్ల మధ్య ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ మ్యాచ్ కు అతిధ్యం ఇచ్చిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఇండియా మలేషియా జట్ల మధ్య ఈ ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వబోతుంది. ఈ తరహా ఫిఫా ఫ్రెండ్లీ కప్ హైదరాబాద్ నగరంలో జరగడం ఇది మొదటిసారి కావడం విశేషం. ఎంతో ఘనమైన చరిత్ర కలిగి, ఫుట్బాల్ ఒలంపియన్ల కేంద్రంగా పేరుగాంచి భారతీయ ఫుట్ బాల్ క్రీడకు కేంద్రంగా వెలుగొందిన హైదరాబాద్ నగరంలో ఫుట్బాల్ క్రీడా తన చారిత్రక వైభవాన్ని కోల్పోతుంది. దశాబ్దాలుగా విస్మరించబడి, దినదినం క్షీణించిపోతున్న ఈ క్రీడకు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రేవంత్ రెడ్డి అనేకసార్లు ప్రకటించారు. స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో వివిధ ఫుట్ బాల్ క్రీడల్లో పాల్గొని నగర క్రీడాకారులను ఉత్తేజ పరిచిన సంగతి విధితమే. అంతేకాకుండా ఇటీవల సీఎం కప్ 20 24 టార్చ్ రిలే సందర్భంగా జూనియర్ ఫుట్ బాల్ టీమ్ ను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా అక్టోబర్ 3, 6,9 వ తేదీల్లో ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ కప్పుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆతిథ్యం ఇచ్చి ఘనంగా నిర్వహించి హైదరాబాద్ నగర క్రీడాభిమానుల అభిమానం చూరగొంది. ఆ మ్యాచ్ ను నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ ఫిఫా మరియు ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ ప్రతినిధుల ప్రశంసలు అందుకుంది.

ప్రభుత్వ ప్రతినిధిగా చాగంటి ని మర్యాదపూర్వకంగా కలిసిన సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

కాకినాడ, నవంబర్ 15 (వార్తాప్రభ) : విద్యార్థుల నైతిక విలువల ప్రభుత్వ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని, విద్యాశాఖతో భాగస్వామ్యం అవుతూ, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించే గొప్ప బాధ్యత ఎంతో శ్రేష్ఠమైనది బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నట్లు సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు తెలిపారు.ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు కి కేబినెట్ ర్యాంక్‌తో పోస్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్ని భర్తీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం కాకినాడలోని చాగంటి కోటేశ్వరరావు నివాసానికి సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతినిధిగా వెళ్లి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు అభినందనలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తన పదవీకాలంలో విద్యార్థిలోకానికి సత్ప్రవర్తన, నడవడిక, నైతిక విలువలతో నేర్పే కర్తవ్యాన్ని తనకు అప్పగించినందుకు ప్రభుత్వానికి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

అసెంబ్లీ సాక్షిగా రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పిన మంత్రి సుభాష్

● కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట ● కర్నూలులో 100 పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు

● మరో 7 ఆసుపత్రులకు స్థలాలు కేటాయింపు ● రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ వెల్లడి

వెలగపూడి,నవంబర్ 15 (వార్తాప్రభ) : తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, తమ గుండెల్లో పెట్టుకుని ఆశీస్సులు అందించిన రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. అసెంబ్లీ సాక్షిగా, రాష్ట్ర మంత్రివర్గం కొలువుతీరిన నిండు సభ వేదికగా మంత్రి తన ప్రజలపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా దేవాలయంగా భావించే అసెంబ్లీలో ప్రజల పక్షాన వాణి వినిపించేందుకు అవకాశం ఇచ్చిన సొంత నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్మిక శాఖ ప్రగతి, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పై మంత్రి సుభాష్ ఈరోజు అసెంబ్లీలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమం, వారికి అమలు చేస్తున్న సంక్షేమంపై దృష్టి సారించామని మంత్రి వివరించారు. కర్నూలులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, తణుకులో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అచ్యుతాపురంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఇటీవల శంకుస్థాపన చేశామన్నారు. అలాగే గుంటూరు,పెనుగొండ, నెల్లూరు, శ్రీకాకుళంలో ఆసుపత్రుల నిర్మాణానికి స్థలాలు మంజూరు చేసామన్నారు. ఈఎస్ఐ కార్పొరేషన్ కు అప్పగించిన విజయవాడ దగ్గర లోని గుణదల ఆసుపత్రిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నామన్నారు. గత వైసిపి పాలనలో రూ.616 కోట్లు నిధులు ఉన్నప్పటికీ కార్మికుల సంక్షేమానికి వినియోగించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 14 లక్షల 50వేల మంది ఇన్సుర్డ్ పర్సన్స్ ఉన్నారని, ఆ సంఖ్యను 25 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈఎస్ఐ నిబంధనల ప్రకారం 20 వేల మంది కార్మికులు ఉన్నచోట మాత్రమే 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసే అవకాశం ఉందని, తణుకులో 12,610 మంది మాత్రమే ఉన్నారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తణుకు పరిసర ప్రాంతాల్లో పలు పరిశ్రమలు,చేపల చెరువులు ఎక్కువగా ఉన్నందున కార్మికుల కోసం ఆ ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు సూచించారు. గత ప్రభుత్వం కార్మిక శాఖను నిర్వీర్యం చేసి, గాలికి వదిలేసిందని మంత్రి సుభాష్ ఎద్దేవా చేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని,స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. పదిమంది దాటి పనిచేసే ప్రతి ప్రాంతం కార్మిక శాఖ పరిధిలోకి వస్తుందని, కొన్ని విభాగాల యాజమాన్యాలు కార్మికుల వివరాలు వెల్లడించడం లేదన్నారు. తద్వారా కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారు అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చాలామంది కార్మికులు మృత్యువాత పడ్డారని విచారం వ్యక్తం చేశారు. పూర్వ పరిస్థితి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు ఇచ్చారు.బాలలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపకారం చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ హెచ్చరించారు.

జిల్లాకు రెండు ఇసుక రీచ్ లు కేటాయింపు : కలెక్టర్

కాకినాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : ఇసుక అందుబాటులో లేని కాకినాడ జిల్లాకు ప్రక్క జిల్లా తూర్పుగోదావరి జిల్లాలోని వేమగిరి, తీపర్రు-3 ఇసుక రీచ్లు ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. ఇందుకు జీవో ఎంఎస్.66ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. సవరించిన ఉచిత ఇసుక విధానం-2024ప్రకారం జిల్లా స్థాయిలో అన్ని ఇసుక కార్యకలాపాలు జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్వహణ, పర్యవేక్షణ చేస్తుందన్నారు.కాకినాడ జిల్లాలో కాకినాడ,పెద్దాపురం, గొల్లప్రోలు ప్రాంతాల్లో మూడు స్టాక్ యార్డులు ఏర్పాటు చేసి వినియోగదారులకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలోని ఇసుక రీచ్లు నుండి సుమారు 5వేల టన్నుల ఇసుక సరఫరా అవుతోందన్నారు.టన్ను ఇసుక కాకినాడ స్టాక్ యార్డ్ వద్ద రూ.600/-,పెద్దాపురం స్టాక్ యార్డ్ వద్ద రూ.600/-,గొల్లప్రోలు స్టాక్ యార్డ్ వద్ద రూ.582/-లు లోడింగ్ ఛార్జీల రూపంలోచెల్లించాలన్నారు.లోడింగ్ చేయడానికి ఏజెన్సీలను నియమిస్తామన్నారు. కార్యక్రమంలో డిఆర్వో కె.వెంకట్రావు,జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ అపోలో ట్రాన్స్హోక్యాథెటర్ బృహద్ధమని కవాటం మార్పిడి

కాకినాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : అపోలో హాస్పిటల్స్ కాకినాడలో అరుదైన చికిత్స విజయవంతంగా నిర్వహించామని యూనిట్ హెడ్ ఐ.వి.రమణ వెల్లడించారు. అత్యంత ప్రమాదకర టాగి (ట్రాన్స్ క్యాథ టిక్ అరోటికల్ ఇన్ఫలంటేశన్)అనే శస్త్ర చికిత్సను కాకినాడ అపోలో ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ తంగెళ్ళ. వెంకటేశ్వరారావు (కార్డియాలజీ),డాక్టర్.జి.సంజీవ్ కిషన్ (కార్డియాలజీ),డాక్టర్. నాగేశ్వరావు. (అనస్తి షియా) 9 మంది బృందంతో కలిసి విజయ వంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశారని ఆయన తెలిపారు.రాష్ట్రంలోనే మొదటిసారిగా ఈ శస్త్ర చికిత్సను 74 సంవత్సరాల వయ స్సు గల పేషంట్ సేనాపతి రాఘవులు పిఠాపురం మండలానికి సంబధించిన వ్యక్తి టాగి (ట్రాన్స్ క్యాథెటర్ బృహద్ధమని కవాటం మార్పిడి) అనారోగ్యంతో బాధ పడుతున్నాడని,గుండెకు సంబంధించిన సమస్య కావడం, మొదటి సారి ఈయనకు బైపాస్ సర్జరీ కూడా జరగటంతో ప్రమాదకర పరిస్థితిలో సుమారు మూడు గంటలకు పైగా సమయం తీసుకుని ఈ చికిత్స చేయడం జరిగిందన్నారు.గుండెలో ముసుకుపోయిన రంధ్రాలను క్లీన్ చేసే శస్త్ర చికిత్సను తొడ కండరాల నుంచి పరికరాలు పంపించి విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందన్నారు.ఇది హై రిస్క్ తో కూడుకున్న ఆపరేషన్ అని,ఆసుపత్రికి వచ్చే సమయంలో బాధితుడు చాలా క్రిటికల్ స్టేజ్ లో ఉన్నాడని,ఇప్పుడు చాలా ఆరోగ్యవంతంగా ఉన్నాడన్నారు. ఇప్పటివరకూ ఇతర రాష్ట్రాల్లో చేసిన ఆపరేషన్ మొదటి సారి కాకినాడలో మాత్రమే జరిగిందన్నారు. పేషంట్ తన అనుభవం వివరిస్తూ వైద్యులకు, అపోలో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటి జనరల్ మేనేజర్ జివిఆర్.మూర్తి,మార్కెటింగ్ మేనేజర్ అంజిబాబు,సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

● వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

జి.కొండూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా పులివాగు పక్కనున్న గ్రామ పంచాయితీ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ గ్రామ సర్పంచ్ మండల అరుణ తో కలిసి శుక్రవారం పునఃప్రారంభించారు. భారీ వర్షాల కారణంగా వాటర్ ప్లాంట్ పూర్తిగా వరద ముంపుకు గురైంది. దీంతో ప్లాంట్లో కొంతభాగం మిషనరీ పాడైపోవడంతో ప్లాంట్ కొన్ని రోజులు మూతపడింది.ప్లాంట్ మూతపడటంతో సురక్షిత మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు గ్రామ పంచాయతీ పాలకుల దృష్టికి తీసుకువ చ్చారు.గ్రామ పంచాయతీ సాధారణ నిధులు వెచ్చించి గ్రామ సర్పంచ్ మండల అరుణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు పర్యవేక్షణలో మినరల్ వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తు లు చేయించారు.ప్లాంట్ కు సంబంధించి ఏవైతే మిషనరీ పాడయ్యాయో వాటి స్థానంలో కొత్తవి బిగించి తిరిగి వినియో గంలోకి తీసుకువచ్చారు.గ్రామ పంచాయతీ ద్వారా ఎంతో కాలం నుంచి ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందిస్తు న్న మినరల్ వాటర్ ప్లాంట్ ను పునఃప్రారంభించడం సంతోషంగా ఉందని ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు. గ్రామ పంచాయతీ మినరల్ వాటర్ ప్లాంట్ ను పునఃప్రారంభించడం పట్ల గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి),మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య,పజ్జూరు శ్రీనివాసరావు,బత్తిన శ్రీనివాస్,పజ్జూరు రామకృష్ణ,మరీదు నాని పాల్గొన్నారు.

కత్తి పట్టిన ఏకత్వా విద్యార్థులు.. రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

● క్రీడల వలన విద్యార్థుల మేధో శక్తి అభివృద్ధి చెందుతుంది

● అమరనేని రమేష్ బాబు, ఏకత్వ పాఠశాల చైర్మన్

పొన్నవరం,నవంబర్ 15 (వార్తాప్రభ) : కత్తి పట్టిన ఏకత్వా పాఠశాల విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి అండర్ 19 పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అడపా నాగ సూర్యావతి శుక్రవారం తెలిపారు. వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో ఎనిమిదివ తరగతి చదువుతున్న దేవిశ్రీ దీపక్ శాబర్ విభాగంలో, మండల కార్తీక్ ఫోయిల్ విభాగంలో, మండల యస్వంత్ ఇప్పి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం రాష్ట్రస్థాయి ఎంపికైన ముగ్గురు క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పాఠశాల అధినేతలు అమరనేని రమేష్ బాబు, జ్యోతి ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛమిచ్చి ఎంతగానో అభినందించారు. ఎంపికైన విద్యార్థులు కర్నూలు జిల్లాలోని నవంబర్ 26, 27, 28 తేదీలలో జరగబోయే అండర్ 19 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామం, ఆటలాడడం వలన విద్యార్థుల మేధో శక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వీరికి శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయమ విద్యా విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులముడి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అమరనేని మనోజ్, కార్తీక్, సింధూర, శాంతి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పెడన శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన



పెడన,నవంబర్ 15 (వార్తాప్రభ) : పెడన పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం నాడు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలు రెండవ రోజు ఈ ప్రదర్శన ఏర్పాటు చేయగా విద్యార్థులు పలువురు ప్రముఖులు ప్రదర్శనను తిలకించారు. వారం రోజులపాటు అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రంథ పాలకుడు బసవేశ్వర రావు ఈ కార్యక్రమాలలో పర్యవేక్షిస్తున్నారు.

జిజిహెచ్ కు వీల్ చైర్లు బహూకరణ..

కాకినాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తొండంగికి చెందిన డివిఎస్ లిమిటెడ్ కంపెనీ 20 వీల్ చైర్లు బహూకరించారు. వీటిని రోగుల సౌకర్యార్థం వాడాలని కోరారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఎంపీఆర్. విఠల్ వీటిని స్వీకరించి కంపెనీ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ ఆర్.సుధాకర్, సూపర్వైజర్ ఎన్. బాలకృష్ణ, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఆర్ఎంవో డా.వై.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమం కోసం ఒకే అసోసియేషన్ ఉండాలి..

● మాజీ సైనికుల సంక్షేమం కోసం నిర్ణయం..

● ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు వెల్లడి

విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : విజయవాడ నగరం లో మాజీ సైనికుల యన్.టి.ఆర్, జిల్లా నేక్స అసోసియేషన్ అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు ఆధ్వర్యం లో రాష్ట్రం లోని అన్ని జిల్లా ల మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొని సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశం లో మాజీ సైనికులు అందరూ కలసి ఒకే రాష్ట్రం.. ఒకే అసోసియేషన్... ఉండాలని ఇటీవల విశాఖ , కర్నూల్, జిల్లా లో జరిగిన సమావేశం లో నిర్ణయించినట్లు సమావేశం లో చర్చించినారు.శుక్రవారం విజయవాడ లో జరిగిన సమావేశం లో మాజీ సైనికుల రెవెన్యూ సమస్యలు, ఉద్యోగ రిజర్వేషన్, సంక్షేమ పథకాల అమలు చేయాలని ప్రభుత్వానికి వినతి చేశాల నిర్ణయం తీసుకోవటం జరిగింది.రాష్ట్రం లో మాజీ సైనికుల సంక్షేమం కోసం రాష్ట్రం లో ఒకే.. ఒక్క... అసోసియేషన్ ఉండేలా ఎన్నికలు జరగాలని, ఆ ఎన్నికలు కూడా మంగళ గిరి లో నిర్వహించేలా అందరం కలసి ఒక్క మాట పై ఉండాలని మాజీ సైనికుల నిర్ణహించుకొన్నారు. ఈ ఎన్నికలు నవంబర్ నెల చివరిలో గాని, డీశంబర్ నెల మొదటి వారంలో గాని జరపాలని నిర్ణయించారు. ఈ సమావేశం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గరిమెళ్ళ శివ నాగేశ్వర రావు, అన్నే రామరావు (కృష్ణ), యన్. నాగేశ్వర రావు (ఒంగోలు), గోవింద రావు,(గుంటూరు), గునకర్ రావు (విజయనగరం), తాండ్ర సాంబశివరావు(బాపట్ల), యం. యస్.యన్.రెడ్డి (పల్నాడు),రమేష్ (ఏలూరు), అడపా శంకర్ (కాకినాడ), పూర్ణ చందర్ రావు (శ్రీకాకుళం), మరియు ఇతర జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

డ్రైనేజీ అధికారుల వైఫల్యం... రైతులు పాలిటి శాపం



కోడూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : డ్రైనేజీ అధికారుల వైఫల్యం కారణంగా.. కోడూరు మండల దిగువ ప్రాంత రైతుల పాలిట శాపంగా మారింది. సముద్రపు ఉప్పునీరు ఎగువకు రాకుండా పాలకాయ తిప్ప అవుట్ పాల్స్ స్లూయిస్ వద్ద తాత్కాలిక చర్యల్లో భాగంగా వేసిన ఇసుక మూటలు గతంలో ఆక్వా రైతులు తొలగించారు. వారిని వెంటనే డ్రైనేజీ అధికారులు పునరుద్ధరించక పోవడంతో, వందలాది ఎకరాలలో వరినట్లు నీట మునిగాయని రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం ఇసుక మూటలు ఐనా ఉప్పునీరు ఎగువకు రాకుండా అడ్డుకట్ట వేయమని పలువురు రైతులు అనేకమార్లు అధికారులకు తెలియపరిచినప్పటికీ వారు ఎటువంటి చర్యలు చేపట్టక పోవుట కారణంగానే నేడు వరి నాట్లు మరలా నీట మునిగాయని రైతులు ఆరోపిస్తున్నారు.

హంసలదీవి బీచ్ వద్దకు కరువైన భక్తుల రాక

కోడూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : కార్తీక పౌర్ణమి సందర్భంగా హంసలదీవి బీచ్ వద్దకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఊహించిన స్థాయిలో భక్తుల రాక కరువైంది. గత సంవత్సరం 15 వేల మందు భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. కానీ ఈ సంవత్సరం రెండు నుంచి మూడు వేల మంది భక్తులు వచ్చినట్లు తెలుస్తుంది.దీనికి ప్రధాన కారణం అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా ఉండటం వల్ల దూర ప్రాంతాల నుంచి భక్తులు రాలేకపోతున్నారని పలువురు భక్తులు వాపోతున్నారు. దీనికి మరొక కారణం అల్పపీడనం కారణంగా సముద్రం ఉద్రిక్తత గా ఉండటంతో భక్తులు స్నానాలు ఆచరించేందుకు పెద్దగా ఆసక్తి చూపటం లేదని తెలుపుతున్నారు.

ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి

మైలవరం,నవంబర్ 15 (వార్తాప్రభ) : రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం క్రింద మైలవరం మండలంలోని వెదురుబీడెం గ్రామంలో శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ ఎల్. మోహన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో గిరిజనుల అభ్యున్నతికి పాటు పడిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ గ్రామ సభకు విచ్చేసిన ఎంపిడివొ పి. అనురాధ మాట్లాడుతూ జన జాతీయ గౌరవ్ దివస్ గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక గ్రామసభ లు నిర్వహించు కోవడం జరుగుతుందని అన్నారు. భగవాన్ బిర్సా ముండా (1875-1900) స్వాతంత్ర్య సమరం గురించి, గిరిజనుల హక్కులు,పేసా (PESA) చట్టం,ఫారెస్ట్ రైట్ యాక్ట్ చట్టం గురించి అవగాహన కల్పించారు. గిరిజన సమాజానికి భగవాన్ బిర్సా ముండా చేసిన సేవలను కొనియాడారు.కనిమెర్ల తండా గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక మరియు గ్రామానికి అవసరమై న మౌళిక సదుపాయాలు గురించి గ్రామ సభలో చర్చించారు.అనంతరం గ్రామం లో కొంతమంది పెద్దలను సన్మానించా రు.గ్రామంలో స్వచ్ఛత పెంపొందించేలా, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సిడిపివో కె.పుష్పలత, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి, వైద్య ఆరోగ్యశాఖ,అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్చువల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

గుంటూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : భారతదేశపు మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 వ తేదీ న బాలల దినోత్సవం జరుపు కుంటున్న విషయం మనందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా వర్చువల్ సర్వీసెస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జి కె రావు నగర్, పాత గుంటూరు నందు గల మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ (నెంబర్ 58) లో చదువుతున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఆర్థిక సహాయం, స్పోర్ట్స్ కిట్స్ మరియు అల్పాహారం అందించడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని సమాజంలోకి తీసుకు వెళ్లడానికి కృషి చేస్తున్నటువంటి సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కి ధన్యవాదాలు. చిన్న పిల్లలు చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వల్ల వారు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి ఎదుగుతారని ట్రస్ట్ సభ్యులు, దక్షిణ మధ్య రైల్వే సలహాదారులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ఐదు సంవత్సరాల నుండి పాఠశాల విద్య ప్రారంభం అవుతుంది కాబట్టి ప్రతి ఒక్క తల్లి తండ్రి వారి పిల్లలను పాఠశాలకు పంపే బాధ్యతను తప్పనిసరిగా నిర్వహించాలి. క్రమం తప్పకుండా వారి పిల్లలను పాఠశాలకు పంపి ప్రాథమిక విద్య ఉన్నత విద్య తరువాత పెద్ద చదువులు చదివే విధంగా తల్లిదండ్రులు, గురువు బాధ్యత తీసుకునే విధంగా ఉండాలని ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ కి చిన్న పిల్లలంటే చాలా ఇష్టం కనుక నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుతున్నామని వారికి తగిన సౌకర్యాలు కల్పించి చదువును అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలోను అలాగే ప్రైవేటు పాఠశాలల్లోనూ విద్యార్థులకు విద్యతో పాటు మంచి మంచి విషయాలను అందించే విధంగా ఉండాలని ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కోనంకి మురళీ కృష్ణ యాదవ్, లక్ష్మీ ప్రసన్న, దుర్గా ప్రవీణ్, సత్య, పాఠశాల హెడ్మాస్టర్ శివ నాగరాజు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

శాఖ గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన, సమీక్షలు

విజయవాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు శుక్రవారం పుస్తక ప్రదర్శన, పుస్తక సమీక్షలు, మరియు మాదక ద్రవ్యాలు, పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించడమైనది. తదుపరి రిటైర్డ్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆర్. శ్రీ నివాసులు మాదక ద్రవ్యాలపై ఉపన్యసించడమైనది.మాదక మత్తు లో భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. యువత మత్తుకు దూరంగా ఉండాలని అన్నారు. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి, విజ్ఞానానికి పుస్తక పఠనం ఎంతో ముఖ్య మన్నారు. అంతేకాకుండా పుస్తకం చదవటం వలన మానసిక పరిపక్వత వస్తుందని అన్నారు. ప్రతి రోజూ లైబ్రరీ కి వెళ్ళి పుస్తక పఠనం చేసేవారికి ప్రపంచ చరిత్ర కళ్ళ ముందే ఉంటుందని అన్నారు. కావునా ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వెళ్లి కొంత సమయం కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ కె.కె. ప్రణీత సిబ్బంది విద్యార్థులు,పాఠకులు పాల్గొనడమైనది.

గురుస్వామి దుర్గారావు కి ఎంపీపీ కుటుంబం గౌరవ సత్కారం

విస్సన్నపేట,నవంబర్ 15 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో 36 సంవత్సరాలుగా శబరిమల అయ్యప్పకు సేవలందిస్తున్న ఓలేటి దుర్గారావు గురుస్వామికి ఎంపీపీ పి ఎం వనజాక్షి భర్త వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్ పూలదండతో సత్కరించారు. 36 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన శిష్య బృందం భారీ ర్యాలీ నిర్వహించారు. గతంలో వైస్ ఎంపీపీ గా నాడు నేడు గ్రామ పెద్దగా ఆయన సేవలు మరపురాని మధురమైన మరువలేని మహోన్నతమైనవిగా సర్వత్రా చెప్పుకుంటున్నారు

అధ్యాపక్. జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి,నవంబర్ 15 (వార్తాప్రభ):మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ నూతనంగా ఏర్పాటు చేసిన అధ్యపక్ జూనియర్ కాలేజ్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్,జనార్దన్ రెడ్డి, ప్రసాద్,రఘునాథ్, బాలు,శ్రీధర్ గౌడ్,మురహరి మరియు తదితరులు పాల్గొన్నారు.

శివ నామా స్మరణలతో హొరెత్తిన భీమలింగం

వలిగొండ నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి):మండల పరిధిలోని సంగెం గ్రామంలోని బ్రిడ్జి వద్ద స్వామి భీమ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భీమ లింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనాటి నుండి సాంప్రదాయంగా కార్తిక పౌర్ణమి సందర్భంగా ఇక్కడ ప్రజలు మూసిలో గంగ స్నానం ఆచరించి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి యొక్క కోరికలను నెరవేర్చాలని ఆ భీమ లింగేశ్వరుని తలుచుకుంటారని ఆనవైతిగా వస్తుందని రాబోయే రోజుల్లో ఈ మూసి భీమలింగేశ్వర స్వామి మహిమగల దేవుడని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళనలో భాగంగా మూసి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా భీమలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకున్న తర్వాత సీఎం రేవంత్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భీమ లింగేశ్వర స్వామీ ఆలయా అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయగా వెంటనే అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా శుక్రవారం కార్తిక మాసం సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివుని వేడుకున్నారు.అనంతరం నోముల జంగారెడ్డి సబిత ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి,కాంగ్రెస్ నాయకులు బద్దం సంజీవరెడ్డి,కాసుల కృష్ణ,మాజీ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,కీసరి మల్లారెడ్డి జక్కల వెంకటేష్,బిజెపి నాయకులు తానేష్,జి జె ఆర్ రాష్ట్ర నాయకులు కీసరి కిరణ్ రెడ్డి,మంద నరసింహ వరికుప్పల మల్లేష్,జక్క వెంకట్ రెడ్డి,రాఘవరెడ్డి భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కశిరెడ్డి భూమి పూజ .

ఎల్బీనగర్/నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి):కడ్తాల్ మండలం,వైనిగండి (వి)పరిధిలో గల పురేంద్రపురిలో శుక్రవారం నూతన శివాలయం మరియు దత్తాత్రేయ స్వామి దేవాలయం నిర్మాణానికి దూద్యనాయక్,శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆయన సతీమణి మాధవి రెడ్డి హాజరై,భూమి పూజ చేశారు.గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.50వేలు విరాళం ప్రకటించారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైసిగండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిఘా నేత్రాలతోనే నేరాల నియంత్రణ .

-బి.యన్ రెడ్డి నగర్ లి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

ఎల్బీనగర్/నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి) నిఘా నేత్రాలతోనే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. శుక్రవారం టీచర్స్ కాలనీ ఫేస్-2లో ఏర్పాటు చేసిన నూతన సిసి కెమెరాలను వనస్థలిపురం వైసిపి కాశిరెడ్డి, సీఐ శ్రీనివాస్, మీర్పేట్ సిఐ నాగరాజ్, ఎస్సై వెంకట్ రెడ్డిలతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. నిఘా నేత్రాలతోనే నేరాలను అదుపు చేయవచ్చని, మహిళలు, ప్రజల రక్షణ, దొంగతనాలు అరికట్టడానికి సిసి కెమెరాల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల కడుపు కొట్టి నిలబడ్డ ఎన్టీపిసి?!!

● భూమి, నీళ్లు స్థానికం... ఉద్యోగాలు అస్థానికం ● బూడిద, కాలుష్యం ప్రజలకు యజమానులు ఏసీ రూముల ఆఫీసర్లా? ● ఏం ఒరగబెట్టారని 40 ఏళ్ల వేడుకలు ● ఎంతమందికి ల్యాండ్ లూజర్ కింద జాబులు ఇచ్చారు ● సిఎస్ఆర్ నిధులతో ఎన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారు ● సార్లకు వెలుగులు.... స్థానికులకు చీకట్లు ● చిమ్నీల పొగకు చిద్రమవుతున్న రామగుండం ప్రజానీకం ● భరిస్తున్న బతుకులకు నవరత్న ఎన్టీపీసీ వెలుగులు పంచేనా ● మాజీ ఎమ్మెల్యే, యూనియన్ నాయకులు, స్వచ్ఛంద సేవకులు, సోషల్ మీడియా వారియర్లు డిమాండ్

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)భూ నిర్వాసితుల కడుపు కొట్టి నిలబడ్డ ఎన్టీపిసి.... నేడు 40 ఏళ్ల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం పట్ల మాజీ ఎమ్మెల్యే, యూనియన్ నాయకులు, స్వచ్ఛంద సేవకులు, సోషల్ మీడియా వారియర్లు వివిధ ప్రశ్నలు సంధిస్తూ తమ తమ డిమాండ్లను వివిధ వార్తా ప్రసారాల ద్వారా ఆవేదనతో తెలియజేస్తున్నారు. భూమి, నీళ్లు స్థానికం... ఉద్యోగాలు అస్థానికం అని కంటతడి పెడుతున్నారు. బూడిద, కాలుష్యం ప్రజలకు యజమానులు ఏసీ రూముల ఆఫీసర్లు అని అంటున్నారు. ఏం ఒరగబెట్టారని 40 ఏళ్ల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఎంతమందికి ల్యాండ్ లూజర్ కింద జాబులు ఇచ్చారు అని, సిఎస్ఆర్ నిధులతో ఎన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారు అని క్వశ్చన్ చేస్తున్నారు. సార్లకు వెలుగులు.... స్థానికులకు చీకట్లు కమ్ముకున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిమ్నీల పొగకు చిద్రమవుతున్న రామగుండం ప్రజానీకంకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా భూ నిర్వాసితులకు నష్ట పరిహారం, బెనిఫిట్లు, ఉద్యోగ అవకాశాలు, విద్య, వైద్యం, ఇతరత్రా సౌకర్యాలు సదుపాయాలు భరిస్తున్న బతుకులకు నవరత్న ఎన్టీపీసీ వెలుగులు పంచాలి అని డిమాండ్ చేస్తున్నారు. వేడుకలకన్నా కంపెనీ కోసం త్యాగం చేసిన భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడం ఉత్తమమైన, ప్రధమమైన విషయమని తెలియజేస్తున్నారు.

సంతోషం ప్రసాద దేవత సంతోషిమాత!!

● మహిళలకు అత్యంత పవిత్రమైన రోజు కార్తీక శుక్రవారం ● దేవాలయాల్లో సంచతరించుకున్న కార్తీక పౌర్ణమి శోభ ● రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)భక్తులకు, భక్త జనానికి సంతోషం ప్రసాదించే దేవత సంతోషిమాత అని తెలిపారు రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎనిమిదవ కాలనీలోని అల్లూరు సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. 108 కిలోల ఒడిబియ్యం 108 లీటర్ల పాలతో అభిషేకం చేపట్టారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన సంధ్యారాణి కార్తీక పౌర్ణమి విశిష్టతను తెలియజేశారు. మహిళలకు అత్యంత పవిత్రమైన రోజు కార్తీక శుక్రవారం అని అన్నారు. భక్తిశ్రద్ధలతో తెల్లవారుజామునే తలస్నానాలు ఆచరించి, వత్తులు కాల్చి, అభిషేక కార్యక్రమాలు చేపట్టి, ఉపవాస దీక్షను మహిళలు కొనసాగిస్తారని అన్నారు. సనాతన ధర్మానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే కార్తీక పౌర్ణమి వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో మార్పు తీసుకురావాలి అని సంతోషిమాతను వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సదానందం, వసంత గొప్ప భక్తులు అని ప్రశంసించారు.

మహాలక్ష్మితో అన్ని రూట్లలో డిమాండ్!!

● బస్సుల పెంపు, అదనపు ట్రిప్పుల కోసం ప్రత్యేక కృషి ● ఉచితంగానే టాయిలెట్ల సదుపాయం ● ప్రయాణికుల భద్రత, సేఫ్టీ ప్రయాణం ఆర్టీసీ లక్ష్యం ● గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంతో అన్ని రూట్లలో డిమాండ్ పెరుగుతున్నట్లు, ఆ మేరకు విజ్ఞప్తులు, ఫిర్యాదులు అధిక సంఖ్యలో నమోదు అవుతున్నట్లు డయల్ యువర్ డిఎం కార్యక్రమం సందర్భంగా వివరాలను వెల్లడించారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం. శుక్రవారం ఉదయం 11 గంటలకు నుంచి 12 గంటల వరకు జరిగిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో సుమారు 30 మంది ఫోన్ ద్వారా సంప్రదించి వివిధ అభిప్రాయాలను, ఫిర్యాదులను చేసినట్లు తెలిపారు. ఎక్కువగా గోదావరిఖని నుంచి మణుగూరుకు మధ్యాహ్న, రాత్రి సమయంలో బస్సు సర్వీసులు నడపాలని విజ్ఞప్తులు వచ్చాయన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పెద్దపల్లి నుంచి వివిధ గ్రామాలకు బస్సు కనెక్టివిటీ పెరగాలని కోరినట్లు తెలిపారు. గోదావరిఖని నుండి మంథని వయా పోతన కాలనీ, 8వ కాలనీ, సెంటినరీ కాలనీ బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరినట్లు తెలిపారు. గోదావరిఖని నుండి మంథనికి సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు రెండు, మూడు బస్సులు నడపాలని కోరినట్లు తెలిపారు. గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ఉచితంగా ప్రయాణికుల కోసం టాయిలెట్లు ఏర్పాటు చేశామని ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు. జర్నలిస్టులపై ఆర్టీసీ సిబ్బంది ఎవరు కూడా కక్షపూరితంగా వ్యవహరించరు అని, ప్రతి జర్నలిస్టు కచ్చితంగా అక్రిడేషన్, ఐడెంటిటీ కార్డు, బస్ పాస్ చూపించాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనపై బురద!!

● కుటుంబ సర్వే పథకంపై నిర్లక్ష్యం ● ఇంటింటికి వెళ్ళమంటే... ఎక్కడపడితే అక్కడ ● సెక్యూరిటీ వద్ద సమగ్ర కుటుంబ సర్వే ఫారాలు

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనపై బురద చల్లడం అంటే ఇదే. వివరాల్లోకి వెళితే..... ఇంటింటికి వెళ్లి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేసే సమగ్ర కుటుంబ సర్వే పథకంపై ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అనడానికి ఈ చిత్రమే నిదర్శనం. ఇంటింటికి వెళ్ళమంటే... ఎక్కడపడితే అక్కడ ధరఖాస్తు ఫారాలను వ్యక్తులకు ఇస్తున్నారంటే ఎంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నరో అర్థం చేసుకోవచ్చు. రామగుండం పేరుతో ఉన్న ఒక పెద్ద కంపెనీ గేటు వద్ద సెక్యూరిటీ టేబులుపై సమగ్ర కుటుంబ సర్వే పూరించబడి వివరాలు రాసి ఉన్న ఫారాలు ఎందుకు ఉన్నాయ్ అంటారు...?సంఘటనపై దర్యాప్తు జరిపి, కారకులు ఎవరో పసిగట్టి, చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

ఎన్టీఆర్ నగర్ శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి జిల్లా గణేష్ వితరణ...

కూకట్ పల్లి,నవంబర్15 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో గల ఎన్ టి ఆర్ నగర్ శ్రీ నల్లపోచమ్మ, ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి స్థానిక నాయకుడు జిల్లా గణేష్ విరాళంగా 20 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక పూర్ణమి సందర్భంగా ఆలయ కమిటి సబ్యులు మలేష్, నాగరాజు, సాయి, తదితరుల సమక్షంలో విరాళాన్ని అందజేశారు. ఈ ఆలయం నిర్మాణదశలో ఉన్నందున దాతలు ఆలయ కమిటీ సభ్యులకు సహకరించి ఆలయ నిర్మాణంలో భగస్వామ్యులు అవ్వాలని వారు కోరారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

అర్ధరాత్రి దారిదోపిడికి పాల్పడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్.

కూకట్ పల్లి,నవంబర్15 (వార్తా ప్రభ):అర్ధరాత్రి దారిదోపిడి పాల్పడుతున్న బీర్బల్ సింగ్, నరేష్, భాగ్యందర్ సింగ్, రవి అని నలుగురు దోపిడి దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలిపారు. శుక్రవారం డివిజన్ పరిధి కేపిహెచ్బి పోలీస్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నలుగురు దారి దోపిడి దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ కెపిహెచ్బి ప్రాంతంలో అర్ధరాత్రి పూట దారిదోపిడికి పాల్పడుతున్న గండి మైసమ్మ కు చెందిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. నిందితులందరూ కుత్బుల్లాపూర్ మండలం గండి మైసమ్మ చౌరస్తా దగ్గరలో ఉన్న డబుల్ బెడ్ రూం హలో నివాసం ఉంటూ దారి దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితుల నుండి రెండు మొబైల్ ఫోన్స్ స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా ముమ్మ రెడ్డి ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి,నవంబర్15(వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో గల శ్రీ హరి హర దేవస్థాన చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో అభిషేకం మరియు ప్రత్యేక పూజలలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ,పాదం సూర్య,గడ్డం వీర , పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు మూర్తి, వర్రె నాగరాజు, అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల దాడిలో మొదటి ముద్దాయి కేటీఆరే.

చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే

.-డా.సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లి,నవంబర్15(వార్తాప్రభ):గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో నికృష్టమైన రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారని, అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ అనువనువు ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడమే ఎజెండాగా బీఆర్ఎస్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం మీకు ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చగొడుతూ గుమ్మడి కాయ దొంగ ఎవరు అంటే కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా కేటీఆర్ లగచర్ల కుట్ర చేసారని అన్నారు. మల్లన్నసాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని, పదేండ్లు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ బీఆర్ఎస్ అమలు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరితో మాట్లాడారా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్ ను నమ్మడం లేదన్నారు. ప్రజాపాలనలో అభివృద్ధిని అడ్డుకోవడానికి కేటీఆర్ నీచమైన కుట్రలకు పాల్పడుతున్నాడని, దళిత, గిరిజన, బీసీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడానికి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొడంగల్ లో భూ సేకరణ జరుపుతుందని అన్నారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్ లో తీసుకురావడం ప్రభుత్వ ఆలోచనని, పరిశ్రమలు వస్తే తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

" ఎమ్మెల్యే కశిరెడ్డి రేపటి పర్యటన వివరాలు"..

ఎల్బీనగర్/నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి)
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ఉ.11కు కల్వకుర్తి పట్టణంలో పిఏసిఎస్ కార్యాలయంలో అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా వ్యాపారవేత్తలు ఉపాధి నైపుణ్యాలకు సంబంధించిన సమావేశంలో పాల్గొంటారు. అనంతరం రఘుపతి పేట(వి)లో మ.12:30కు, జీడిపల్లి(వి)లో మ. 2:30కు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. తదుపరి హైదరాబాద్ బయలుదేరుతారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

ఎడిటోరియల్

పవన్ డెసిషన్ కి ఫుల్ సపోర్ట్!

ఏపీలోని టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన ఒక పాలసీ డెసిషన్ కి ఏకగ్రీవంగా మొత్తం సమాజం నుంచి మద్దతు దక్కుతోంది. ఇంతకీ ఆ డెసిషన్ ఏమిటి పవన్ ఏమిటి చెప్పారు, ఆయన చేసిన ఆ ప్రతిపాదిత విధాన ప్రకటన ఏమిటి అన్నది కనుక చూస్తే ఏపీ శాసన సభలో గురువారం జరిగిన ప్రొసీడింగ్స్ లోకి వెళ్లాలి.పవన్ కళ్యాణ్ సభలో డిప్యూటీ స్పీకర్ గా రఘురామ కృష్ణం రాజుని అభినందించే కార్యక్రమంలో మాట్లాడుతూ సోషల్ మీడియా పోస్టింగుల మీద కీలక వ్యాఖ్యలు చేశారు. భావ ప్రకటన స్వేచ్చకు హద్దు ఉండాలని, అయితే అది హద్దులు దాటుతోందని ఆయన అభిప్రాయ పడ్డారు.సోషల్ మీడియా పేరిట అనుచిత అసభ్యకరమైన పోస్టింగులు పెట్టే సైకో శాడిస్టిక్ నేచర్ ఎక్కువ అయిందని ఆయన అన్నారు. అంతే కాదు తల్లిని చెల్లిని కుటుంబంలోని మహిళలను సైతం చూడకుండా విచ్చలవిడిగా అసభ్యకరమైన పోస్టింగులు పెడుతున్నారని ఆయన అన్నారు.దీనికి ఎక్కడో ఒక చోట అడ్డుకట్ట పడాలని అది ఏపీ అసెంబ్లీ నుంచే మొదలు కావాలని పవన్ గట్టిగా కోరారు. ఈ రోజుల సామాజిక విప్లవం బాగా అధికమైనదని అయితే అది చెడు ప్రభావానికి దారి తీయరాదు అని పవన్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చేఅనుచితమైన పోస్టింగును కట్టడి చేసేలా పదునైన చట్టం రావాలని ఆయన గట్టిగానే కోరారుఅయితే దీని మీద ఏపీ సమాజం మొత్తం మీద మంచి స్పందన ఆయనకు లభించింది. పవన్ మాట్లాడింది ఆయన కోరుకుంటున్నది నూరు శాతం కరెక్ట్ అని అంతా అంటున్నారు. సోషల్ మీడియా పోస్టింగులు దారుణంగా ఉంటున్నాయని సమాజంలో అత్యధికులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కోరుకుంటున్న విధంగా కనుక బలమైన చట్టం వస్తేనే వీటికి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట పడుతుందని అంతా అంటున్నారుఅదే టైం లో పెద్ద చిన్నా చూడకుండా ఆడా మగ తేడా లేకుండా కనీస విచక్షణ అన్నది కోల్పోయి సామాజిక మాధ్యమాలలో అరాచకంగా పెడుతున్న పోస్టింగులతో ఎంతో మంది మానసికంగా కుంగిపోతున్న నేపధ్యం ఉందని అంతున్నారు.పవన్ ప్రకటన తరువాత సినీ రంగం సాఫ్ట్ వేర్ రంగం నుంచి కీలకమైన ఇతర రంగాలకు చెందిన వారి మద్దతు అధికంగా వస్తోంది. పవన్ ప్రతిపాదించిన సోషల్ మీడియా అబ్యూజ్ ప్రొటెక్షన్ అనే చట్టాన్ని చాలా తొందరగానే తీసుకురావాలని అంతా కోరుతున్నారు.ఇక్కడ పవన్ ఈ చట్టం గురించి చెబుతూ ప్రజాస్వామ్యం స్ఫూర్తి గురించి కూడా చెప్పారు ప్రజాస్వామ్యంలో సమ్మతి వెనక అసమ్మతి ఉంటుందని భిన్న అభిప్రాయాలు వాదనలు ఉంటాయని అదే అసలైన ప్రజాస్వామ్యమని ఆయన అంటూనే వాటిని సైతం దాటేసి ఇష్టారాజ్యంగా దారుణమైన పోస్టింగులు పెట్టడం అంటే సమాజం ఎటు పోతోంది అని అంతా అంటున్న నేపధ్యం ఉంది. ఏది ఏమైనా పవన్ స్టేట్మెంట్ కి మాత్రం అంతా జై కొడుతున్నారు. ఇలాంటి చట్టం కనుక ఏపీలో వస్తే అది దేశంలోనే మొదటిది అవుతుంది. అలా దేశానికి మారదర్శకత్వం చేసిన ఘనత ఏపీతో పాటు దానిని ప్రతిపాదించిన పవన్ కి కూడా దక్కుతుందని అంతా అంటున్నారు.

నాటు సారాను అరికడదాం

గౌరవం మర్యాద ఆర్థిక స్థితి ఆరోగ్య స్థితిని కాపాడుకుందాం-నాగేశ్వరరెడ్డి

రెడ్డిగూడెం నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెం మండలం అన్నేరావుపేట గ్రామంలో నవోదయం సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం కార్యక్రమం జరిగింది. అన్నేరావుపేటలో జరిగిన ఈ కార్యక్రమం లో టీడీపి మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని గుండె కాలేయం మెదడు మూత్రపిండాలు పనితీరు మందగించి మరణాలు సంభవిస్తాయనినాటు సారా తయారీలో నాణ్యత లోపించిన బెల్లం పండ్ల తొక్కలు చెక్కలు అపరిశుభ్రమైన నీరు అమ్మోనియా నవాసారం పట్టిక లాంటి పదార్థాలు వాడిన సారా ను ప్రజలు సేవించడం వల్ల ఆరోగ్యం క్షణిస్తోందని అన్నారు.నాటు సారాను తయారు చేయడం సేవించడం చట్టరీత్యా నేరమని ప్రజలు గౌరవ మర్యాదలు ఆర్థిక స్థితి,ఆరోగ్య స్థితి కోల్పోతారని నాటు సారాను అరికడదామని నాగేశ్వరరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ మరియు మండల రెవిన్యూ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై నిత్యాన్నదాన ట్రస్టు కి రూ 1 లక్ష విరాళం అందజేత

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శుక్రవారం గులాముద్దీన్ నగర్, మాచవరం, విజయవాడ కు చెందిన ఆవాల సూర్యరావు శ్రీ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం నిమిత్తం ఆలయ అధికారులను కలిసి రూ. 1,00,000/- లను విరాళంగా అందజేశారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదార్వచనం కల్పించగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముందడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం

● విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. 52వ డివిజన్ కొత్తపేట లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ మెట్లు, సైడ్ కాలువలకు రూ 19 లక్షలతో చేపట్టనున్న నిర్మాణం 53 వ డివిజన్ పరిధిలో సుబ్బరామయ్య వీధి నుండి హిందూ హైస్కూల్ వరకు రూ 62 లక్షలతో చేపట్టనున్న తారు రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆరు నెలల కూటమిపాలనలో అహర్నిశలు, శ్రమిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కార్పొరేటర్ ఉమ్మడి చంటి మాట్లాడుతూ సుజనా చౌదరి పార్టీలకతీతంగా పనిచేస్తూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ పశ్చిమ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారులు జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎయి రామకృష్ణ, ఇయి వెంకటేశ్వరరెడ్డి, కూటమి నేతలు బొమ్మసాని సుబ్బారావు ,అడ్డూరి శ్రీరామ్, ఎంఎస్ బైగ్, అమ్మిశెట్టి వాసు, కొప్పిరెడ్డి ,ఎస్ ఎన్ మూర్తి, కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), మహాదేవు అప్పాజీ రావు, మరుపిళ్ల రాజేష్, బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, ఆర్షద్, అలాగే మైలవరపు దుర్గారావు, అత్తులూరి పెదబాబు, మైలవరపు కృష్ణ, బోగవల్లి శ్రీధర్, తిరుపతి అనూష, పైలా సురేష్, తిరుపతి సురేష్, ఈగల సాంబ, కనకరావు, వివిధ డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన అమరవీరులకు ఘన నివాళులు జిల్లా కలెక్టర్

మచిలీపట్నం నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి) గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్లో గిరిజన అమరవీరులను స్మరించుకుంటూ జన జాతీయ గౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, గిరిజన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు స్వాభిమానం గౌరవంతో వేరొకరి సొమ్ముకు ఆశపడకుండా జీవించే వారని ప్రస్తుతించారు. వారు ఆర్థికంగా వెనుకబడినప్పటికీ సాంఘికంగా, మహిళా సాధికారతలో ఎంతో ముందు ఉంటారని అన్నారు. విద్య లేక, సరైన అవగాహన లేక కనీసం ఆధార్ కూడా పొందలేకపోతున్నారని, ఈ అంశంపై దృష్టి సారించి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గిరిజనులకు ఆధార్ నమోదుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ కీలకం కాబట్టి ఒకచోట స్థిరపడి ఉండి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు జిల్లా సమగ్ర అభివృద్ధిలో గిరిజనులను భాగస్వామ్యం చేయుటకు కృషి చేస్తామన్నారు. గిరిజన జాతుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర పోరాటంలో గిరిజన అమరవీరుడు బిర్సా ముండా స్ఫూర్తిని దేశవ్యాప్తం చేసే లక్ష్యంతో ఆయన జన్మదినాన్ని జన జాతీయ గౌరవ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి ధూర్జటి కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించారు. గిరిజన సంఘం నాయకులు కుంభ అయ్యప్ప స్థానిక సుకర్లబాదలో నిర్మిస్తున్న గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కారణాలు తెలుసుకొని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు. నెహ్రూ యువ కేంద్రం మై భారత్ టీం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు, గిరిజన సోదరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలు ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

లక్షలాది భక్తులు పుణ్యస్నానాలు

మచిలీపట్నం నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి)పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్లో పుణ్య స్నానాలు చేసే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ లో సముద్రునికి పూజలు, కర్పూర హారతి నిర్వహించి స్నానమాచరించారు. అనంతరం మంత్రివర్యులు దారి పొడవునా భక్తులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారు ఎక్కడి నుంచి వచ్చారు వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారిని కోరారుఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు నదులు, సముద్రాలలో పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయాల్లో పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు ప్రతి సంవత్సరం మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు స్నానమాచరిస్తుంటారన్నారు. వారి సౌకర్యం కోసం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలు జరుగుతున్నాయని రాత్రంతా అక్కడ భక్తులు జాగరణ చేసి ఇక్కడికి వచ్చి స్నానమాచరిస్తుంటారన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారులన్నీ విద్యుత్ దీపాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. రెవిన్యూ,పోలీసు సిబ్బంది 500 మందికి పైగా ఈరోజు రద్దీ నియంత్రణ చేస్తున్నారని, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా ఫాల్కన్ వాహనాన్ని ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరా ద్వారా ఎప్పటికప్పుడు మొత్తం చుట్టుపక్కల ప్రాంతాల్ని వ్యవస్థను అంతటిని పరిశీలిస్తున్నామన్నారు. మత్స్య శాఖ ద్వారా పడవలు, 60 మందికి పైగా గజఈతగాల్లను ఏర్పాటు చేసి ఏర్పాటు చేశామన్నారు. నీటి ప్రవాహము, లోతు స్థాయిని బట్టి గుంజలు నాటి తాళ్లు కట్టి భక్తులకు ఆ లోపలే స్నాన ఆచరించే విధంగా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ గత నాలుగయిదు రోజులు నుంచి రెవెన్యూ, పోలీసు, పారిశుధ్య సిబ్బంది మంగినిపూడి బీచ్ ప్రాంతంలో భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. దేవాదాయ శాఖ ద్వారా పులిహోర ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దాదాపు 1000 లీటర్లకు పైగా పాలను చిన్నపిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఎవరూ కూడా తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి టాగింగ్ ఏర్పాట్లు చేశామన్నారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొంటున్న వారందరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం మంత్రివర్యులు బీచ్ ఒడ్డున శివలింగానికి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంత్రివర్యులు జిల్లా ఎస్పీతో కలిసి ఫాల్కన్ వాహనంలో డ్రోన్ ద్వారా తీసిన చిత్రాలు మానిటర్లో పరిశీలించారు.తదుపరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో చిన్న పిల్లల చేతికి ట్యాగులు వేసి పాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ మచిలీపట్నం డిఎస్పి అబ్దుల్ సుభాని మెరైన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పలువురు రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితర అధికారులు అనధికారులు, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు.

ఇటీవల స్వర్గస్తులైన అరవ మాధవి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.

కలిదిండి నవంబర్ 15 (వార్తా ప్రభ) వైస్సార్సీపీ ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు,కైకలూరు మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు కలిదిండి మండలం,పెదలంకలో ఇటీవల ప్రసవ సమయంలో స్వర్గస్తులైన అరవ మాధవి స్వగృహమునకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించరు.వీరితోపాటు మాజీ కలిదిండి మార్కెట్ యార్డ్ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ రావు, సర్పంచ్ మోకా రామకృష్ణ, అయినాల సత్యనారాయణ,ముద్దం రంగబాబు,దుగ్గిరాల నాగు, ఇమ్మాని కోటేశ్వరరావు, ఇమ్మాని శ్రీను,ఇమ్మాని రాము,అయినాల నాగు,తోకల శ్రీను,ముద్దం కృష్ణ,పోకల కోటి,దాసరి రాజు,గంగుల శ్రీను,ఎక్కో నారాయణ,తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు

డూండి రాకేష్ కి ఎల్లప్పుడూ ఓ అన్న లాగా అండగా ఉంటా

● తెదేపా రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ , డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా డూండి రాకేష్ నియమితులైన సందర్భంగా శుక్రవారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ఒక అన్న లాగా అన్నింటా అండగా ఉంటానని డూండి రాకేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆశీర్వదించారు.

కొత్తపేట పోలీసుల సకాల స్పందనతో.... తల్లి వడికి చేరిన ఐదేళ్ళ బాలుడు

పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాలుని తల్లి దండ్రులు

విజయవాడ పశ్చిమ నవం బర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని కొత్తపేట (టూ టౌన్) పోలీస్ స్టేషన్ పరిధి, బావి పంపులు సెంటర్ ప్రాంతంలో ఐదు సంవత్స రాల వయస్సు గల రామ్ చరణ్ శుక్రవారం ఉదయం తప్పిపోవడంతో తల్లిదండ్రులు కంగారు పడి కొత్తపేట పోలీసులకు తమ హృదయ వేదన వినిపించారు. సమాచారం తెలుసుకున్న కొత్తపేట సీఐ కొండలరావు తన సిబ్బందిని అప్రమత్తం చేసి క్షణాల్లో ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టించారు.దారి తప్పిన ఐదు సంవత్సరాల బాలుడు రామ్ చరణ్ ని గుర్తించి తల్లిదండ్రుల వడికి చేర్చారు.. కొత్తపేట మహిళా ఎస్ ఐ మోర్ల వరలక్ష్మి చేతులు మీదుగా బాలుడ్ని తల్లికి అప్పగించారు. సకాలంలో స్పందించిన కొత్తపేట పోలీసులకు బాధిత తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ విజేత స్కూల్ లో ఘనంగా" గురు పౌర్ణమి వేడుకలు"

పొదలకూరు నవంబరు 15 (వార్తాప్రభ) స్థానిక రామమందిరం వీధిలోని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి మాట్లాడుతూ గురువులు ఉపాధ్యాయులను పెద్దలను పూజించే రోజున గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు.హిందువులు ప్రతి సంవత్సరం "ఆషాఢ శుద్ధ పౌర్ణమి"రోజున గురు పౌర్ణమి జరుపుకుంటారు.ఈ రోజున గురు పూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకొంటారు.తమ జీవితానికి మార్గ నిర్దేశం చేసి,ముక్తి వైపు నడిపించినందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు.గురువులు పట్ల ఇదే గౌరవం అని వేళలు పాటిస్తున్నప్ప టికి ఈ రోజు "వ్యాస మహాముని "పుట్టిన రోజు కాబట్టి ఈ రోజంత ప్రాధాన్యం ఉంది.ఈ రోజు చాలా మంది ప్రజలు రోజు పొడపునా ఉపవాసం ఉంటారు. సూర్యోదయం వేళ ఆరంభించి చంద్రోదయం వేళకు ముగిస్తారు.చంద్రోదయాన్ని చూసిన తర్వాత లేదా సాయంత్రం పూజలు ముగిసిన తర్వాత ఉపవాసకులు ఆహారం స్వీకరిస్తారు.అని యాజమాన్యం గురు పౌర్ణమి గురించి ప్రాముఖ్యతను తెలియజేయడా నికి పాఠశాల యందు ఉప్పు శివలింగమును వేసి అలంకరించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అయిన జి.కామాక్షి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పాల్గొని భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు ఎదగాలి

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మాధవ్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

ఇబ్రహీంపట్నం నవంబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి):- స్థానిక గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మాధవ్పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత భవిష్యత్తు మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థినీ విద్యార్థులు ఎదగాలని సూచించారు. అందుకు చదువు ప్రధాన సాధనమని అన్నారు. సమాజానికి అభ్యున్నతికి ప్రతి విద్యార్థి తన వంతు కృషి అందించాలని, అందుకు ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలని తెలిపారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలను భావితరాలకు ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందులో ప్రధాన పాత్ర గురువులు పోషించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎలమందరావు మాట్లాడుతూ అభ్యసించిన చదువు భవిష్యత్తులో అందరికీ ఉపయోగపడినప్పుడే సార్థకమవుతుందని, దానికి తగిన విధంగా ఆక్స్ఫర్డ్ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాలలో చదువులో ప్రతిభ కనిపించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.

నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించిన షెల్టర్ హోమ్స్ నిర్వహణపై పరిశీలన

షెటర్ హోమ్స్ లో ఉంటున్న వారితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కమిషనర్

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి) నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించిన షెల్టర్ హోమ్స్ నిర్వహణపై విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం రాణి గారి తోట, హనుమాన్ పేట, గవర్నర్ పేట, చిట్టి నగర్ ప్రాంతాలలో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. షెల్టర్ హోమ్స్ లో ప్రస్తుతం ఉన్న భోజన, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్స్,పడక వసతులు ఎలా ఉన్నాయి, అక్కడ ఎవరెవరు వస్తున్నారు వంటి అంశాలపై వారితో స్వయంగా మాట్లాడి, అక్కడ కనిపిస్తున్న వసతులు, వారి వివరాలు తెలుసుకున్నారు. షెల్టర్ హోమ్స్ లో ఉన్న ప్రతి రూము, మరుగుదొడ్లు, నీటి సరఫరాను కమిషనర్ పరిశీలించారు. రాణి గారి తోట లో ఉన్న షెల్టర్ హోమ్ లో మరుగుదొడ్లు పాడైపోవడం గమనించి త్వరితగతిన మరుగుదొడ్లను యుసిడి వారి అనుసంధానంతో మరమతులు చేయాలని, భవనం పాత పడిపోవటం చూసి వెంటనే రంగులు వేయించాలని అధికారులను ఆదేశించారు. షెల్టర్ హోమ్స్ లో నివసిస్తున్న నిరాశ్రయులు ఎక్కడి నుంచి వస్తున్నారు? ఏ కారణం వల్ల నిరాశ్రయులయ్యారు? ఎప్పటినుండి ఉంటున్నారు? వారికి కుటుంబ

సభ్యులు ఎవరైనా ఉన్నారా? ఇలాంటి అంశాలను యుసిడి విభాగం వారిని తెలుసుకొని నివేదికని సమర్పించమన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందడం కోసం వచ్చే ప్రజలు,వారి కుటుంబ సభ్యులకు చికిత్స పొందే వరకు కుటుంబ సభ్యులు ఉండుటకు ఆశ్రయం కల్పించే విధంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర నూతన షెల్టర్ హోమ్ ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోమనే అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం వారి నేషనల్ అర్బన్ లైవ్ హెడ్ మిషన్ 2.0 పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ఇతర ప్రదేశాల నుండి పని కోసం వచ్చే నిరాశ్రయులుగా ఉండే వర్కర్లకు లేబర్ చౌక్ల కోసం లేబర్ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో సంయుక్త పరిశీలన చేసి లేబర్ చౌక్ ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.ఎన్ యు ఎల్ ఏం 2.0 పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసే షెల్టర్ హోమ్స్ లో నిరుపేదల జీవన ఉపాధి కోసం ఒకటి సిటీ లైవ్లీహుడ్ సెంటర్లు కూడా ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) వెంకటనారాయణ, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు,సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి. సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, యు సి డి టెక్నికల్ ఎక్స్పర్ట్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ధైనందిన జీవితంలో సైన్స్ కూడా భాగమే

విజ్ఞాన దర్శనీ అధ్యక్షులు రమేష్

కొండపల్లి క్రాంతి హైస్కూల్ విద్యార్థులకు సైన్స్ పై అవగాహన

ఇబ్రహీంపట్నం నవంబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):- ప్రతి వ్యక్తి ధైనందిన జీవితంలో సైన్స్ కూడా భాగమే అని అన్నారు విజ్ఞాన దర్శనీ అధ్యక్షులు రమేష్.కొండపల్లి క్రాంతి హైస్కూల్ గురువారం నాడు విద్యార్థినీ,విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 7,8, 9,10 తరగతుల విద్యార్థులకు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థులలో సైన్స్ గురించి ఆలోచన ను పెంపొందించే విధంగా అనేక ప్రయోగాలు చేయించి చూపించారు.సుమారుగా 50 రకాల ప్రయోగాలు పిల్లల చేత చేయించి వారికి అర్థమయ్యే రీతిలో చూపించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శనీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ నిత్య జీవితంలో భాగమే అని, మనం చేసే పనులను సైన్స్ సూత్రాలతో అనుసంధానం అయి ఉంటాయన్నారు. . సైన్స్ అనేది ల్యాబ్, ప్రయోగాలు,టెస్ట్ ట్యూబ్, సాధనాలు మాత్రమే కాదని,మనం గాలి పీల్చడం నుండి వాడే సెల్ ఫోన్ల వరకు, తాగే నీటి నుండి వాడే కారు వరకే కాకుండా మన ధైనందిన జీవితంలో ప్రతి దానిలో సైన్స్ ఉందన్నారు. సైన్స్ లేకుండా మనం ఒక్కరోజు కూడా బతకలేం. అందుకే సైన్స్ అంటే కేవలం సాధనాలు వాడుకోవడం మాత్రమే కాదని, ఆలోచన విధానంలో మార్పులు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శోభారాణి,ఆదం రాజు, పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, హై విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలి

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థులు సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాలలోని ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని అభయ ఫౌండేషన్ నిర్వహించే ఆశ్రమంలోని సభ్యులకు నిత్యావసరాలు, గృహోపకరణ వస్తువులు, దుస్తులు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఎంబీఏ విద్యార్థులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా సామాజిక బాధ్యతలను సైతం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణకుమార్, విభాగాధిపతి డాక్టర్ విజయదుర్గాప్రసాద్ కోఆర్డినేటర్ జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 17వ తేదీన ప్రజా వైద్య శాల ఆధ్వర్యంలో .....

హార్ట్ కు జనరల్ సమస్యలకు సంబంధించిన ఉచిత మెడికల్ క్యాంపు

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఈనెల 17వ తేదీన హార్ట్ కు జనరల్ సమస్యలకు సంబంధించిన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని ప్రజా వైద్యశాల డాక్టర్ వి శ్రవణ్ కుమార్ తెలిపారు, శుక్రవారం పాల్ ఫ్యాక్టరీ టర్నింగ్ రామరాజు నగర్ ఫ్లైఓవర్ భాగంలో ప్రజా వైద్యశాల హాస్పిటల్లో ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ ఆదివారం రామరాజు నగర్ బ్రాంచ్ ప్రజా వైద్యశాల వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు, ఇటీవల కాలంలో ఎక్కువగా హార్ట్ స్ట్రోక్ వచ్చి చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రయోజనాలు దృష్ట్యా ప్రజా వైద్యశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఇద్దరు కార్డియాలజిస్ట్ బృందంతో పరీక్షల్ని నిర్వహించి కన్సల్టేషన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు, దీంతోపాటు ఏదైతే జనరల్ సమస్యలకు సంబంధించి గ్యాస్టిక్ కడుపునొప్పి వాంతులు విరోచనాలు జ్వరం బీపీ షుగర్ ఆయాసం దగ్గు జలుబు కీళ్ల నొప్పులు వీటికి సంబంధించి జనరల్ సమస్యలు అయినటువంటి ప్రతి ఒక్కదానికి ఉచిత కన్సల్టేషన్ జనరల్ ఫిజిషన్ అయినటువంటి డాక్టర్ హరిహరన్ చే ఉచిత కాన్సల్టేషన్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు, ఇందులో ప్రజా వైద్యశాల యొక్క టీం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని

తెలిపారు, దీనితోపాటుగా షుగర్ గ్యాస్టిక్ షుగర్ టెస్ట్ ఉచితంగా చేసి ఉచితంగా మెడిసిన్ కూడా ఈ క్యాంపులో ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు, ఈ సదవకాశాన్ని పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా శ్రావణ్ కుమార్ కోరారు,

జెట్ ఫాల్ డ్రైన్ల నిర్వహణలో స్కాడా సిస్టం (ఆధునిక సాంకేతికతను) ఉపయోగించండి

సెన్సార్ల ద్వారా జెట్ఫాల్ డ్రైన్లలో ఆటంకాలను గుర్తించండి

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆధునిక సాంకేతికత ను ఉపయోగించి అవుట్ ఫాల్ డ్రైవర్ నిర్వహణ చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కేఎల్ రావు నగర్ జెట్ ఫాల్ డ్రైన్, వరద ప్రభావిత ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, కండ్రిక రాజీవ్ నగర్, బుడమేరు పరివాహక ప్రాంతాలు, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కే ఎల్ రావు నగర్ లోన అవుట్ ఫాల్ డ్రైన్ ను పరిశీలించి, పూడికలు తీసి నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను అదిరించారు. సెన్సాస్ తో పనిచేసే స్కాడా (సూపర్వైజరి కంట్రోల్ అండ్ డేటా ఎక్విజేషన్) సిస్టంతో నీటి ప్రవాహం తెలుసుకునేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సిస్టం ద్వారా వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా డ్రైనలలో ప్రవహించేటట్టుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కాడా ద్వారా ఎక్కడెక్కడ నీటి ప్రవాహం తగ్గిందో తెలుస్తుందని, తద్వారా ఆ డ్రైన్లలో పూడికలు తీసి నీటి ప్రవాహం లో ఆటకం లేకుండా చూసేటట్టుగా చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ నగరాన్ని గుంతలు లేని నగరంగా చేయాలని అధికారులను ఆదేశించారు. తన పర్యటనలు రోడ్డు పైనున్న ఒక గుంతను గమనించి, ఇంజనీరింగ్ సిబ్బంది దానిపై ఇప్పుడువరుకు ఎటువంటి చర్యలు తీసుకోనందుకు ఆగ్రహం వ్యక్తం చేసి పనిలో జాప్యం వహిస్తే ఖఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరంలో ఉన్న గుంతలను త్వరితగతిన పూడ్చాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సర్కిల్-2 పరిధిలో గల వరద ప్రభావిత ప్రాంతీలైనా బుడమేరు వంతన్న, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ నుండి నున్న సరిహద్దు వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాడైపోయిన రోడ్లు, డివైడర్లు, పేవర్ బ్లాక్స్, ఫుట్ పాత్లు త్వరితగతిన మరమతులు చేసి ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అనుమతి పొందిన పనులను వెంటనే మొదలుపెట్టమని, మొదలుపెట్టిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి,జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ,పి సత్యకుమారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ యేసుపాదం పాదం, ఇతర సానిటేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకొంటూ మార్పులకు అనుగుణంగా బోధన విధానాలు మారాలి

● సుజనా ఫౌండేషన్ సలహాదారు,బిటి అండ్ బిటి చైర్మన్ వి శ్రీనివాసరావు

విజయవాడ పశ్చిమ నవంబరు 15: (వార్తా ప్రభ ప్రతినిధి)రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా తమ బోధనలో మార్పులు తీసుకువచ్చినప్పుడే అధ్యాపకులు తమ వృత్తికి న్యాయం చేసినవారవుతారని సుజనా ఫౌండేషన్ సలహాదారు, బిటి అండ్ బిటి ఛైర్మన్ వి.శ్రీనివాసరావు అన్నారు. కొత్తపేట కెబిఎన్ కాలేజీలో శుక్రవారం కాలేజీ ఐ.క్యు.ఎ.సి విభాగం ఆధ్వర్యంలో 'డ్రీమ్ బిగ్ %-% యాక్ట్ ఫాస్ట్' అంశంపై అధ్యాపకులకు అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదవ పారిశ్రామిక విప్లవం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో అధ్యాపకుల స్థానాన్ని రోబో టీచర్లు ఆక్రమిస్తున్నాయన్నారు. కృత్రిమమేధ ప్రాధాన్యత పెరుగుతోందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని అధ్యాపకులు కూడా తమ నైపుణ్యాలను, విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. రాబోయే రెండు దశాబ్దాలకు సిద్ధంగా ఉండేలా విద్యార్థులను తయారుచే యాలన్నారు. అపజయాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ఉన్నతస్థాయి ఆలోచన ప్రమాణాలతో ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను జ్ఞానం, అవగాహన దశల నుంచి నేర్చుకున్న విషయాన్ని అనువర్తనం (అప్లికేషన్) చేసే దిశగా తయారుచేయాలన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ అధ్యాపకులు పరిశీలన, ప్రయోగ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, ఐ.క్యు.ఎ.సి కోఆర్డినేటర్ షమీమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

భగవాన్ బిర్సా ముండా కు ఘన నివాళులు అర్పించిన కార్పొరేషన్ సిబ్బంది

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద శుక్రవారం ఉదయం భగవాన్ బిర్స ముండా 150 వ జయంతి వేడుకలు నగర కమిషన్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, కార్పొరేషన్ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ బిర్సా ముండా భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడని, జానపద నాయకుడని, ముండా జాతికి చెందినవార ని, 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించారని, 22 ఏళ్ల వయసు (1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని, తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయారని, అతని గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో చిత్రపటం ఉందని, ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు.బ్రిటిషు పలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనదని, బిర్సా ముండా గుర్తుగా రాంచీలోని విమానాశ్రయానికి బిర్సా ముండా విమానాశ్రయంగా పేరు పెట్టారని తెలిపారు. ఇటువంటి విషయాలు యువత తెలుసుకోవడం ఎంతో అవసరమని, బిర్స ముండా వర్ధంతి సందర్భంగా భావిభారత పౌరులుగా అందరికీ ఇటువంటి మహనీయుల గొప్పతనం తెలియాలని తెలిపారు.ఈ వేడుకల్లో అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, జాన్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లతా, మేనేజర్ ఏ యు బి శర్మ, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాకొల్లు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నాగదేవత హోమంలో పాల్గొన్న దారపనేని

కనిగిరి నవంబర్ 15 వార్తా ప్రభ ప్రతినిధి మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వర రావు సతీసమేతంగా కాకొల్లు వారి పల్లె గ్రామంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా నాగర్పమ్మ దేవస్థానంలో నాగదేవత హోమం కార్యక్రమం వేద పండితులు విఠపు కుమారస్వామి సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. నాగదేవత హోమం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగదేవతను దర్శించుకుని, కాకొల్లు నాగేశ్వరరావు, సోదరుడు కొండప నాయుడు లకు పట్టు వస్త్రాలు బహుకరించారు. నాగదేవత హోమం కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా నిర్వహించిన వేద పండితులు విఠపు కుమారస్వామిని దారపనేని చంద్రశేఖర్, కాకొల్లు నాగేశ్వరరావు లు దుశ్శాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరామిరెడ్డి, చంద్ర ఉమామహేశ్వరరావు, వడ్లమూడి నాగేంద్ర, కె వి ఆర్, కాకర్ల వారి కుటుంబ సభ్యులు, గొడుగులూరి వారి కుటుంబ సభ్యులు,మన్నం వారి కుటుంబ సభ్యులు, దుగ్గినేని వారి కుటుంబ సభ్యులు, సంధి రెడ్డి వారి కుటుంబ సభ్యులు, ధనియాల వారి కుటుంబ సభ్యులు, రాయవరపు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని కృపావతికి సత్కారం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి):- బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని చిరివెళ్ల కృపావతిని ఘనంగా సత్కరించారు. కొండపల్లి డివిజన్ పరిధిలోని బాలబాలికలకు స్థానిక పాత నాగార్జున స్కూల్ గ్రౌండ్ లో వివిధ పోటీలు నిర్వహించగా ఉపాధ్యాయిని కృపావతి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు కృపావతి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆమెను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ దేవినేని జోనీ కుమారి, చైర్మన్ పి.కె.సాంబశివరావు, ఎం.యెషయాబాబు, మల్లికార్జున రావు, ఎస్.కె.సర్దార్, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి లో అభివృద్ధి జరగటం లేదు

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

పొదలకూరు నవంబరు 15 (వార్తాప్రభ) మండలంలోని యర్రబల్లి గ్రామంలో శుక్రవారం నాడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు.ఆయన వెంట కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయనతో తమ సమస్యలను తెలియజేశారు తమకు పెన్షన్లు రావడం లేదంటూ పలువురు మహిళలు కాకాణి ఎదుట ఆవేదన.భర్త కోల్పోయిన వితంతువులకు వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయించాలంటూ పలువురు వినతిపత్రం అందించారు. కాకాణిమాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు విడతలలో కొత్త పెన్షన్లు మంజూరు చేసే వారుము. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంలో ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు.అర్హులైన వారందరికీ పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టమని అధికారులను కోరుతానన్నారుసర్వేపల్లి నియోజకవర్గంలో "అవినీతి ఘనం - అభివృద్ధి శూన్యం" గా మారిపోయిందని పేర్కొన్న తెలుగుదేశం నాయకుల అవినీతికి రైతులకు సాగునీటి సమస్యలు ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని అవినీతిపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.నూతనంగా వివాహమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్య గారి కుమారుని దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

" సైలెన్సర్ తీసేసి బైక్ నడిపారు".

ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు .

ఎల్బీనగర్/వార్తప్రభ (నవంబర్ 15): శబ్దకాలుష్యంతో పర్యావరణానికి హాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కొత్తపేట వద్ద జాతీయ రహదారిపై సీఐ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు విద్యార్థులు బైక్ సైలెన్సర్ మార్చి, వాహనదారులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా శబ్దకాలుష్యం చేస్తూ ప్రమాదంతో నడుపుతున్న బైకును ఆపి సీఐ స్వాధీనం చేసుకున్నారు. బైక్‌పై ముందే రూ.4,500 చలానా ఉన్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు. తదుపరి ఆ విద్యార్థులను స్టేషన్లో కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పక పాటించాలని కోరారు.

అంతా అవినీతే!!

కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఉన్నా లేనట్లే!

కూకట్ పల్లి,నవంబర్15 (వార్తాప్రభ):కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో ఆక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది. నిబంధనల కు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తుంటే అడిగే నాధుడు కరువయ్యాడు. అధికారులు నిర్మాణదారులతో లాలూచీ పడటంతో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు ఏడా పెడా పెరిగిపోతున్నాయి. సంబందిత అధికారుల దృష్టికి వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు. లంచాలకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్మాణాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో పరిస్థితిమరీదారుణంగా ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించేవి కొన్ని భవంతులలైతే, రెసిడెన్షియల్ ప్లాన్ అని చెప్పి కమర్షియల్ బిల్డింగ్ లు కట్టే వారితో పాటు తప్పుడు ప్లాన్లతో ఇల్లు నిర్మించే వాళ్ళు ఇక్కడ ఎక్కువగా వున్నారు. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు మత్తులో జిహెచ్ఎంసి నియమ నిబంధనలకు పాతర వేస్తూ అక్రమ భవన నిర్మాణ దారులకు తమదైన శైలిలో అండదండలు అందిస్తున్నారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి), టిపిఎస్ జిహెచ్ఎంసి ఆదాయానికి స్వయంగా గండికొడుతున్నారు. ఉన్నతాధికారుల సహకారంతో వీరు మరింత రెచ్చిపోతున్నారు.వీరు ఆడిందే ఆట, పాడించే పాట గా మారింది పరిస్థితి. ఏసీపీ స్థాయి అధికారి ఉన్నలేనట్లుగా ఉంది. ఇక్కడ సిబ్బంది బరితెగిస్తూ మున్సిపల్ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దండిగా జేబులు నింపుకుంటున్నారు.బయటకు అడుగుపెడితే జేబులు నిండేందుకు వెనక్కి తిరిగి వెళ్లే వ్యక్తులు కాదని

వీరి పై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. వీరి అవినీతి అక్రమాలకు కూకట్ పల్లి అడ్డాగా మారింది. తాత్కాలిక నిర్మాణాలు యజమానుల, బిల్డర్ల దగ్గర నుండి వసూళ్లకు వీరికి రింగ్ మాస్టర్లు వ్యవహరించి అక్రమ నిర్మాణ దారుల నుంచి లక్షల్లో లంచాలు మింగేస్తున్నారు.

సర్కిల్ పరిధిలో భారీ ఎత్తున షెడ్డుల నిర్మాణాలు కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో పెద్ద ఎత్తున షెడ్డులో, అక్రమ నిర్మాణాలు జోరు పెరిగింది. జిహెచ్ఎంసి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టంసారంగా తాత్కాలికంగా అక్రమ నిర్మాణాలు కట్టేస్తున్నారు. కళ్ళ ముందు కడుతున్న చోద్యం చూస్తూకూర్చుంటున్నారు. ఇలాంటి నిర్మాణాల పై పలుమార్లు స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలైతే లేవు.ఈ వ్యవహారం అంతా టౌన్ ప్లానింగ్ టిపిఎస్ కనుసన్నల్లోనే జరగడం విశేషం.

కూకట్ పల్లి సర్కిల్ అడ్డగా బ్రోకర్ల హవా ఏదైనా అక్రమ నిర్మాణం జరిగితే చాలు నేరుగా అక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులతో బేరసారాలు మాట్లాడే బ్రోకర్ల బ్యాచ్ ఎక్కువైంది. అనుమతులు మేము ఇప్పిస్తాం అంటూ ముందస్తుగా అక్రమ నిర్మాణ యజమానులు నుండి మాట్లాడుకుని అధికారులకు సగం తడిపి నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే బదిలీ పై వచ్చిన ఏసిపి, టిపిఎస్ పనితీరు పై స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు తొలిగించకుండా నోటీసులు ఇచ్చాము అంటూ కాలయాపన చేస్తూ అక్రమ నిర్మా ణాల పై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ కూర్చున్నారు. ఇప్పటికైనా నగర జిహెచ్ఎంసి కమిషనర్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్, అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి పెట్టి అక్రమ నిర్మాణా లు, అవినీతి అధికారుల పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మద్యం విధానంపై సామాన్యులలో అసంతృప్తి

అఖండ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎన్నో అంచనాలు ఉన్నాయి. కొన్ని విషయాల్లో కూటమి ప్రభుత్వం వారి అంచనాలను అందుకోలేకపోతోందన్న భావన వివిధ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. ఇసుక, మద్యం విధానాల్లో ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయలేకపోతోంది. ముఖ్యంగా మద్యం విషయంలో వినియోగదారులు చాలా అంచానాలు పెట్టుకున్నారు. అయితే..వారు ఆశించిన విధంగా నూతన మద్యం విధానం లేదని, ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం చేయలేకపోతుందని వారు విమర్శిస్తున్నారు. గతంలో జగన్ ప్రభుత్వం నాసిరకమైన మద్యాన్ని ఎక్కువరేట్లకు అమ్ముకుని సొమ్ము చేసుకుందని, ఆన్‌లైన్ పేమెంట్ లేకుండా చేసిందని, పేదల రక్తాన్ని తాగుతున్నారని అప్పట్లో జగన్‌పై విమర్శలు, పలు ఆరోపణలు వచ్చాయి. జగన్ ప్రభుత్వంపై ముఖ్యంగా మద్యాన్ని వినియోగించేవారిలో తీవ్ర అసంతృప్తి ఉండేది. వారి అసంతృప్తిని వారు ఎన్నికల్లో గట్టిగానే చూపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే..మద్యాన్ని తక్కువ రేటుకు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదే విధంగా నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని కూడా ప్రకటించారు. అయితే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఐదు నెలలు అయినా..మద్యం విషయంలో ఇంకా పాతవిధానాలనే కొనసాగిస్తోంది.ప్రవేట్ వ్యక్తులకు మద్యంషాపులను ఇవ్వడంతో అన్ని రకాల బ్రాండ్‌లు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. అయితే..చంద్రబాబు హామీ ఇచ్చినట్లు మద్యం రేట్లు మాత్రం తగ్గడం లేదు. జగన్ ప్రభుత్వ హయాంలో ఉన్న రేట్లే ఇప్పుడూ అమలవుతున్నాయని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా రూ.99కే ఇస్తామన్న మద్యం షాపుల్లో విరివిగా లభించడం లేదు. దీంతో చంద్రబాబు తమకు కొత్తగా చేసింది ఏముందని మద్యం వినియోగదారులు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా సామాన్య వినియోగదారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వారు వినియోగించే చీఫ్‌క్వాలిటీ మద్యం దొరకడం లేదనే ఆవేదన వారిలో ఉంది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరలను సవరిస్తామని చెప్పిన చంద్రబాబు ఇంత వరకూ దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, ఇంకెప్పుడు ఆయన తీసుకుంటారో తెలియదని, ఇదంతా కాలక్షేపం వ్యవహారమన్నట్లు మద్యం వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వారు ఆశించిన విధంగా మద్యం రేట్లను తగ్గించడం, అదే సమయంలో రూ.99/- కే ఇస్తామన్న మద్యాన్ని విరివిగా లభ్యమయ్యే విధంగా చర్యలుతీసుకుంటే వారిలో నెలకొన్న అసంతృప్తి తగ్గడానికి అవకాశం ఉంది. కాగా మధ్యతరగతి, ఎగువమధ్యతరగతి, ధనవంతులు మాత్రం మద్యం విధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారు ఆశించిన విధంగా క్వాలిటీ, బ్రాండెట్ మద్యం దొరకడంపై వారు ఆనందంగానే ఉన్నారు. గతంలో వీరంతా నాణ్యమైన మద్యం కోసం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా వంటి రాష్ట్రాల నుంచి తెచ్చుకునేవారు. ఇప్పుడు వారికా బాధ లేదు. నాణ్యమైన మద్యం ఇక్కడే దొరుకుతుండడంతో..వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సి. రాజారెడ్డి

సీనియర్ పాత్రికేయులు,, కడప

కెబిఎన్ కళాశాల కళావేదిక పై నేటి నుంచి 'గరికిపాటి' ప్రవచనాలు

విజయవాడ పశ్చిమ నవంబరు 15:(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి మరియు ఎస్.కె.పి.వి.వి. హిందూ హై స్కూల్స్ కమిటీ సంయుక్త నిర్వహణలో ప్రముఖ ప్రవచనకర్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపేట, కె.బి.ఎన్. కళాశాల ప్రాంగణంలోని కళావేదికపై శని, ఆది వారాల్లో (16.11.2024 మరియు 17.11.2024) రోజూ సాయంత్రం గం.6 నుంచి గం.8.30 వరకు ప్రవచనం జరుగుతుందన్నారు.

మా మంచి తాతయ్య



తాతయ్య పిలుపులో
తన్మయత్వమున్నదిజి
వారు చెప్పు కథలలో
నీతి ఎంతో ఉన్నది
తాతయ్య మనసులో
ప్రేమ ఊట ఉన్నది
వారి అనుభవంలో
ఆకాశమే చిన్నది
తాతయ్య మీసంలో
పౌరుషమే ఉన్నది
మెలివేస్తే మాత్రం
అండమెంతో ఉన్నది
తాతయ్య చేతిలో
చేతి కర్ర ఉన్నది
సడుచుసప్పుడెల్లాజి
తోడు వేళ్ళు చున్నది
తాతయ్య కళ్ళలో
కళ చాలా ఉన్నది
వారి నోటి మాటలో
తేనె ధార ఉన్నది
మనుమళ్లను చూస్తే
తాతయ్యకు సంతసము
వారికది మరువురాని
అనుభూతికి చిహ్నము
తాతయ్య ఉన్న ఇల్లు
అందమైన హరివిల్లు
అనురాగాల పొదరిల్లు
పరిమళాల విరిజల్లు
తాతయ్య మా కొండ
కోట రీతిలో అండ
అందుకే తాతయ్యకు
అక్షరాల పూదండ

-గద్వాల సోమన్న,
9966414580

విలువలతో కూడిన విద్యతోనే జీవితం సార్థకం

- తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికను పర్యవేక్షించాలి
- డాన్ బాస్కో వార్షికోత్సవ వేడుకల్లో ఇబ్రహీంపట్నం సీఐ
- వేడుకల్లో ఆకర్షణగా నిలిచిన చిన్నారుల నృత్యాలు

ఇబ్రహీంపట్నం నవంబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):- విలువలతో కూడిన విద్యతో మాత్రమే జీవితం సార్థకతమవుతుందని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం రాత్రి గుంటుపల్లిలో డాన్ బాస్కో (సిబిఎస్ఈ) స్కూల్ 2వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ఎంఈఓ పుష్పలత పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం విద్యార్థుల పై పడుతోందని, దీని వల్ల వారు చెడుమార్గం వైపు వెళ్లే అవకాశం ఉందని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిలో మార్పులు గమనిస్తూ వారి నడవడికను పర్యవేక్షించాలని సూచించారు. తరగతి గదులు విజ్ఞాన ఘనులని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు మంచిగా వినాలని, విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తు సార్థకమవుతుందని తెలిపారు.ఎంఈఓ పుష్పలత మాట్లాడుతూ తరగతి గదిలోనే విద్యార్థుల భవిశ్యత్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. సమాజంలో విద్యకు ఉన్న విలువను గుర్తించాలన్నారు.ఇబ్రహీంపట్నం వైస్ ప్రొవిజినల్ ఐ ఎన్ హెచ్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధిలో తల్లీదండ్రుల పాత్ర ఎంతో కీలకమనీ, వారి సహకారం ఎప్పుడు ఉండాలని కోరారు. తమ స్కూల్స్ లో అధునిక పద్ధతులు ద్వారా బోధన ఉంటుందని తెలిపారు. ముందుగా విద్యార్థినులు భారతనాట్యం ద్వారా అతిథులకు స్వాగతం పలికారు. అతిథులు స్కూల్ ప్రిన్సిపాల్ సందీప్ రెడ్డి విద్యా వార్షిక నివేదిక ను ప్రవేశపెట్టారు.విద్యావిధానంలో అనుసరిస్తున్న విధానాలను వివరించారు. అనంతరం జరిగిన సభలో స్కూల్ కరస్పాండెంట్ జార్జి ఉత్తమ ఉపాధ్యాయనీలు కె. నీలిమ, మోహిని, కె. రాణి, శిరీష, గీత, ఝాన్సీ, జి. రాణి, ఎన్ మణిలను సన్మానించారు. గత విద్య ఏడాదిలో పదిలో మంచి ఫలితాలు సాధించిన వారికి, వివిధ క్రీడల్లో బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి విచారణ గురువు ఫాదర్ ఆంటోనీ, డాన్ బాస్కో స్టేట్ ప్రిన్సిపాల్ విజయ్ ప్రకాష్, గుంటుపల్లి స్కూల్ ఫౌండర్ ఫాదర్ మ్యాత్యు, స్కూల్

మెంటర్ ఫాదర్ జోష్, అడ్మిస్టేటర్ ఫాదర్ సాగర్, క్యాంపస్ ఇంచార్జ్ వేళంగిణి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

డ్రోన్ ఆపరేటర్లు గా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ (ఉమెన్ డ్రోన్ పైలెట్స్)

నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి రాజశేఖర్ బాబు

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు కోవడం ద్వారా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ను నియంత్రించడం, నేరాలును ఛేదించడం, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు వివిధ వి. ఐ. పి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు ప్రత్యేకంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ విధానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలోనే మొట్టమొదటిసారిగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కెమెరాలను ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసులు లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ,ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, అక్రమ ఇసుక రవాణా పై , గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా/ సేవించడం /విక్రయించడం మొదలగు అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వలెన్స్ నిర్వహించి వాటి నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు డ్రోన్ ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసుల పని తీరు పరిశీలించి వారికి పలు సూచనలు సలహాలు అందించడం జరిగింది. అదేవిధంగా శిక్షణ తీసుకున్న మహిళా సిబ్బంది నీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ తో పాటు డిసిపి గౌతమి షాలి , ఇన్స్పెక్టర్ హనీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యువ కళాకారుల పోటీలకు డిసెంబర్ 5 న కళాకారుల ఎంపిక కార్యక్రమం

విజయవాడ పశ్చిమ నవంబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) డిసెంబర్ 16 17 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి యువ కళాకారులకు నిర్వహించే పోటీలకు గాను ఉమ్మడి కృష్ణాజిల్లా కళాకారులను ఎంపిక చేసే కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. శుక్రవారం విజయవాడ దాసరి భవన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, అభ్యుదయ రచయితల సంఘం, ఏఐటీయూసీ ,ఏఐఎస్ఎఫ్' ఏఐవైఎఫ్ ,సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో 30 సంవత్సరాల లోపు యువకులు సాహిత్యం సంగీతం పట్ల ఆసక్తిని పెంపొందించుకోలేకపోతున్నారని ఈ నేపథ్యంలో యువ కళాకారులను ప్రోత్సహించడానికి డిసెంబర్ 16 17 తేదీల్లో విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో రెండు రోజులపాటు సాహిత్య సాంస్కృతిక యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సామాజిక ప్రయోజనంతో కూడుకున్న సాంఘిక నాటికను 30 నిమిషాలకు మించకుండా తయారు చేయాలని అలాగే 15 నిమిషాలకు మించకుండా ఏకపాత్రాభినయం ఐదు నిమిషాలకు మించకుండా పాటల పోటీలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు అన్ని జిల్లాలలో ప్రాథమిక పరిశీలన చేసి ఎంపిక చేసిన కళాకారులు విజయవాడలో జరిగే పోటీలకు హాజరవుతారని తెలిపారు ఈ సందర్భంగా సాహిత్యం కలలపట్ల సెమినార్లు కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు రాష్ట్రంలోని అనేక జిల్లాల నుండి 18 నుండి 30 సంవత్సరాలలోపు కళాకారులు ఈ పోటీలకు హాజరవుతున్నారని వారు తెలిపారు ప్రజానాట్యమండలి నాయకులంకా దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి కృష్ణాజిల్లా కళాకారులను ఎంపిక చేసే కార్యక్రమాన్ని డిసెంబర్ ఐదో తేదీన విజయవాడ దాసరి భవన్లో చేయడం జరుగుతుందని పేర్కొన్నారు ఆసక్తి కలిగిన 18 నుండి 30 సంవత్సరాల లోపు యువతి యువకులు ఈ ప్రాథమిక ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని ఎంపిక చేయబడిన కళాకారులు డిసెంబర్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత పొందడం జరుగుతుందన్నారు రాష్ట్ర స్థాయిలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్ పిచ్చయ్య ఏఐటియుసి విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శి కేఆర్ ఆంజనేయులు మూలి సాంబశివరావు ప్రజానాట్యమండలి నాయకులు కె.వి భాస్కరరావు దాసరి రంగారావు ధోనేపూడి సూరిబాబు భాష తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభల జయప్రదాని విజయవంతం చేయాలి...

ఎండి. జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి

వలిగొండ:నవంబరు 15 (వార్తాప్రభ ప్రతినిధి) డిసెంబర్ 15 నుండి 17 వరకు చౌటుప్పల్ లో జరగనున్న సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదానికి ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు.శుక్రవారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ కేంద్రంలో నిర్వహిస్తున్నామని 15వ తేదీన 10 వేలమందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జిల్లా ఆవిర్భవించి ఎనిమిదేళ్లయిన అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న జిల్లాలో అనేకమంది చిన్న,సన్నకారు,మధ్యతరగతి రైతులు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతున్నారని మరొకవైపు మూసి కాలుష్య జలాలతో పండిన పంటలకు ఆదరణ లేక రైతులు ఆర్థికంగా దివాలా తీస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు, జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నా బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,గంధమల్ల రిజర్వాయర్ పనులు నత్తనడకలో సాగుతున్నాయన్నారు, సిపిఎం దశాబ్దాల పోరాట ఫలితంగా చిన్న నీటి వనరుల ఉన్న బునాది గాని, పిల్లాయిపల్లి కాలువలకు ఇటీవల కాలంలో నిధులు విడుదల చేశారని ప్రభుత్వం వెంటనే కాల్వల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాను పరిశ్రమల కాలుష్యం పట్టిపీడిస్తున్న, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రజల సమస్యల్ని పట్టించుకోవడంలో వారిని ఆదుకోవడంలో పాలకులు పాలకులు విఫలమయ్యారని విమర్శించారు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని రైతు బీమాను విడుదల చేయాలని మార్కెట్లలో నిలువ ఉన్న ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం



చేయాలని డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా మహాసభల్లో జిల్లా వ్యాప్త సమస్యలపై మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించి కార్యచరణను ప్రకటిస్తామన్నారు, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం 3వ మహాసభల జయప్రదానికి జిల్లా ప్రజలందరూ తమ ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని ఆదరించాలని, అన్ని వర్గాల ప్రజలందరూ తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, నాయకులు దొడ్డి భిక్షపతి,వడ్డేమాన్ వెంకటయ్య,మారబోయిన నరసింహ,వేముల నాగరాజు, కొమ్మిడి సత్తిరెడ్డి,వడ్లకొండ శంకరయ్య,ఈర్ల రమేష్,మారబోయిన ముత్యాలు,వడ్డేమాన్ రవి, దయ్యాల నరసింహ,వరకాంతం పుల్లారెడ్డి,ఈర్ల కృష్ణయ్య,వేముల బాబు, సందుల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ మద్యం సీసాలు ను స్వాధీన పరచుకొని వారిపై కేసులు నమోదు

నూజివీడు,నవంబర్ 15 (వార్తాప్రభ) : నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు శుక్రవారం జరిపిన దాడులలో ముగ్గురి వద్ద 44 తెలంగాణ మద్యం సీసాలు ను స్వాధీన పరచుకొని వారిపై కేసులు నమోదు చేసామని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపారు. ఈ దాడులలో నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వై.ఈశ్వర రావు, ఎం.ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్స్ కె.వెంకటేశ్వర రావు, ఎస్ వెంకటేశ్వర్లు పి. వీరయ్య సిబ్బంది పాల్గొన్నారు. గత నెల రోజులో స్టేషన్ పరిదిలో జరిపిన దాడులలో 29 కేసులు నమోదు చేసి 22 మందిని అరెస్టు చేసి, 382 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని రెండు మోటార్ వెహికల్స్ ను కూడా స్వాధీన పరుచుకున్నామని మరియు 21 మందిని 129 B.N.S.S. act పై బైండ్ ఓవర్ చేసామని ఈ బైండ్ ఓవర్ అయిన వారు మరల నేరములకు పాల్పడితే లక్ష జరిమానా మరియు ప్రభుత్వం వారు అందించే సంక్షేమ పధకాలు రద్దు చేస్తామని హెచ్చరించినారు. నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలంలోని (16) మద్యం దుకాణదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి మనిషికి (3)మూడు మద్యం బాటిల్ మించి ఇవ్వకూడదని అదేవిధంగా 21 సంవత్సరం లోపు వారికి మద్యం విక్రయించకూడదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే మద్యం విక్రయించాలని సూచించారు. మద్యం దుకాణదారులు బెల్ట్ షాపులకు మద్యంను సరఫరా చేస్తే సహించేది లేదని, బెల్ట్ షాపులకు అనుమతులు లేవని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాటిని నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించినారు. బెల్ట్ షాప్ ల గురించిన సమాచారం ను ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారి యొక్క ఫోన్ నెంబర్ 9949539933కు సమాచారం తెలియ చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మస్తానయ్య తెలియ చేసినారు.

కార్తీక పౌర్ణమి శివ కేశవులకు ప్రీతిపాత్రమైన శుభదినం

విస్సన్నపేట,నవంబర్ 15 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో పలు శైవ క్షేత్రాలలో శివ కేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా పంచాక్షరి స్మరణలతో శైవ క్షేత్రాలు మారుమోగాయి.తెల్లవారుజామునుండే దైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. 365 ప్లస్ 365,730 ఒత్తులను ఆఫ్ ఆఫ్ గా చేస్తూ జంట వత్తులను ఒక ఒత్తిగా కలిపి 365 వత్తుల ఆవు నేతి ముద్ద వత్తిగా చేసి శివనామస్మరణలతో ఆలయాలు కిటకటాలు ఆడాయి. శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జ్వాలాతోరణం కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు దానాలు జపాలు ఉపవాస దీక్షలు చేయడం వలన పుణ్యం సిద్ధిస్తుందని ప్రతి ఒక్క హిందూ కుటుంబం నమ్ముతోంది అనేది జగం ఎరిగిన సత్యం అని చెప్పవచ్చు. కార్తీక మాసంలో ప్రత్యేకించి దీపారాధన సర్వ శ్రేష్టమైనదని దీపదానం చేస్తే సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని వేద పండితులు తెలియజేస్తున్నారు .కార్తీక పౌర్ణమి రోజున త్రిపురాసురుని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని దీనిని స్మరిస్తూ మహిళలు తులసి చెట్టు వద్ద 365 వత్తులను ఆవునేతితో తడిపి దీపాలు వెలిగించడం జరుగుతుందని ప్రతి ఇంటిలోనూ చిన్న పెద్ద తేడా లేకుండా తలంటు స్నానం ఆచరించి సుచి శుభ్రతలతో పూజ చేయటం ఆలయాలు దర్శించుకోవడం జరుగుతుందని శివారాధన తో చేసే భక్తులు రోజంతా ఉపవాస దీక్షలు చేస్తూ ప్రదోషకాలంలో స్వామికి అభిషేకించి మారేడు దళాలతో పూజించడం పూర్వీకుల నుండి . పరంపరగా వస్తున్న విషయం సర్వత్రా తెలిసిందే. స్థానిక శివాలయంలో పుష్పాలంకరణ కార్యక్రమాన్ని అనుమోలు శివ బాజీ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

షాద్ నగర్ సదర్ మహోత్సవములో బీసీ ఐక్యవేదిక నేత భేరి

హైదరాబాద్,నవంబర్ 15 (వార్తాప్రభ) : రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన సదర్ మహోత్సవ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘాలన్నీ ఏకమై బీసీ సంఘాలతో మమేకమై, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని సహకరించాలన్నారు. అందరూ కూడా తమ తమ కులాల వారీగా యాదవ్ కులం వారు యాదవ్ అని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమగ్ర కుల గణన వల్ల యాదవులకు బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు అమలయితాయని రాజకీయంగా యాదవులకు బీసీలకు రాజకీయ వాటా దక్కుతదని రాజకీయ చైతన్యం కోసమే మన సంఘాలన్నీ నిరంతరం పోరాడుతున్నాయి. కాబట్టి తప్పనిసరి అందరూ కూడా మనం మన గ్రామాలలో సర్వేలకు యాదవ్ అని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించిన యాదవ్ సంఘం సదర్ సంఘం అధ్యక్షులు నడికుడి యాదగిరి యాదవ్ మరియు నడికుడి రఘునాథ్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, చంద్రయ్య యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, గున్న భీమయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, రాము యాదవ్, కృష్ణ యాదవ్, రాజేష్ యాదవ్, అశోక్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, రాజు యాదవ్, లోకనాథ్ యాదవ్, మరియు నియోజకవర్గ వ్యాధుల సంఘం అధ్యక్షులు కార్యదర్శిలు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సదర్ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఎన్‌పీసీఐ లీంకేజీ వేగవంతం చేయాలి

● నగరపాలక సంస్థ కమిషనర్ భావన

కాకినాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ వాళ్ల బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ లింక్ ఎన్‌పీసీఐతో తప్పని సరిగా చేయించుకోవాలని, ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు.నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు,నోడల్ ఆఫీసర్లు,బ్యాంకర్లతో ఎన్‌పీసీఐపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు ఎన్‌పీసీఐ లింక్ అయ్యిందీ లేనిదీ తెలుసుకోవాలన్నారు. అలాగే ఐపీపీబీ(ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్) కు వెళ్లి అప్డేట్ చేయించుకోమని, బ్యాంక్ అకౌంట్ లేకపోతే ఓపెన్ చేయమని చెప్పాలని,సంబంధిత డేటాను వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీకి ఇచ్చి ఆన్లైన్ చేయించుకునేలా చూడాలని కమిషనర్ భావన సూచించారు. నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీపీఐల నమోదుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. అవసరమైతే పనిగంటలకు పెంచుకుని ఎన్‌సీపీఐ నమోదు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్,సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, టీపీఆర్వో శైలజ, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా జ్వాలాతోరణం కార్యక్రమం..

మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 15 (వార్తాప్రభ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కృష్ణాజిల్లా, మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛారణలతో జ్వాలాతోరణం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని శివాలయాల్లో జ్వాలాతోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవాలయాలలో కార్తీక దీపారాధనలను భక్తులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.శివనామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

గ్రంధాలయ వారోత్సవంలో భాగంగా భారీ ఎత్తున పుస్తక ప్రదర్శన

విజయవాడ, నవంబర్ 15 (వార్తాప్రభ) : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల 2 రోజు బందరు రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమమం లో ఎస్.బి. ఐ.మెట్రో రీజినల్ మేనేజర్ ఏ.వి.ఆర్.సుబ్బారావు చే ప్రారంభించబడెను. ఈ ప్రదర్శనలో గ్రంథాలయం నందుని వివిధ రకాల సాహిత్యం, కథలు కవితలు ఆరోగ్యం, జ్యోతిష్యం వాస్తు, సైకాలజి, కాంపిటీటివ్, జీవిత చరిత్రలు, పుస్తకాలను ప్రదర్శించబడేను. ప్రదర్శన తిలకించిన ఆర్ఎం విద్యార్థులను ఉద్దేశించి గతంలో నేను చదివిన పుస్తకాలు ఇందులో ఉన్నవి. పుస్తకాలు ఎంతో విలువైనవి. మీరు యుపిఎస్సి ప్రిపేరు అవ్వాలి అనుకున్నారు తప్పకుండా గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని పుస్తకాలు చదవాల్సిందే చరిత్రలు తెలుసుకోవాల్సింది చరిత్రలు బయట మనకు ఎక్కడ దొరకవు గ్రంథాలయంలోనే ఉంటాయి కాబట్టి ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే ఒక గంట కుదరన్ పక్షంలో అరగంట అయినా పుస్తకం చదవడం అలవాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. గ్రంథాలయాధికారి రమాదేవి ఆర్ఎం గారిని సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు జూనియర్స్ సీనియర్ కళాశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడెను. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ గారు బి ఐ మేనేజర్ గ్రంథాలయ సిబ్బంది వై ధనలక్ష్మి బి రమేష్ కె రాంబాబు ఈజీఎస్ కుమార్ పి నాగమణి వివిధ స్కూల్స్ విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

కంకిపాడు,నవంబర్ 15 (వార్తాప్రభ) : చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పెనుమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని పునాదిపాడు గ్రామంలోని కమ్మవారి కాకతీయ విద్యాస్ ట్రస్ట్ గృహములో దాతలు అందజేసినటువంటి దుస్తులు, దుప్పట్లను విద్యార్థులకు బోడె ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి, తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు కాకతీయ విద్యా ట్రస్ట్ నిర్వహకులు అండగా నిలబడి పిల్లలు ఎదుగుదలకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు అందుగుచ్చుకొని ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలని సూచించారు. చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా విద్యార్థి దశ నుంచి పెంపొందించుకొని, ఉన్నతి స్థితికి వెళ్లిన తర్వాత తోటి వారికి సహాయం చేసే సద్గుణాలను అలవాటు పరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసరనేని కరుణ, మద్దాలి సాయిబాబు, రఘు, బాలూరి వనతి గృహం నిర్వాకులు అనుమోలు వెంకటరత్నం, పి సుగుణమూర్తి, నాగేంద్రబాబు, యార్లగడ్డ రాజా రామ్, యార్లగడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నా పొలంలోవరి పంటను దొంగతనంగా కోసుకుపోయారు.. న్యాయం చేయండి!

ఏలూరుజిల్లా,నవంబర్ 15 (వార్తాప్రభ) : ఏలూరుజిల్లా ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో తన పట్టా భూమిలోని వరి పంటను కొందరు దుండగులు కోసుకు పోయారని వారిపై చర్యలు చేపట్టి పంటను రికవరీ చేసి న్యాయం చేయాలని మేడూరి సర్వేశు స్థానిక పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేసినట్లు తెలిపారు. తన భార్య మేడూరి స్వర్ణ కుమారికి ఆర్ఎస్ నంబర్ 15/6,15/10 నంబర్లలో యం:1.46 సెంట్లు భూమి ఉన్నదని,ఈ సంవత్సరం నీరు లేని కారణంగా 0.35 సెంట్ల మడిలో వరిపంట ఊడ్చాగా అది కోతకువచ్చి రేపో మాపో కోద్దామను కుంటుండగా, గురువారం సర్వేశు గ్రామంలో లేని సమయం చూసి సుమారు 20 బస్తాల ధాన్యం అవు తుందనుకున్న వరి పంటను కోతమిషన్ తో కోయించి ధాన్యం తీసుకు పోయారని తెలిపారు.తన చుట్టుపక్కల రైతులను వాకబ్ చేయగా గతంలో తనను కులంపేరుతో దూషించి తన పోలం ఆక్రమించాలని చూసిన చెక్కపల్లి గ్రామానికి చెందిన నక్కా వెంకన్న తండ్రి కృష్ణ అను అతనిపై కేసుపెట్టానన్న కక్షతో గుర్రం వెంకట్రావ్ తండ్రి వెంకటేశు ,మరికొంతమంది వెంకన్న అనుచరులు కలసి తను దళితుడిని కాబట్టే తన వరి పైరును దొంగతనంగా కోతమిషన్ తో కోయించి ధాన్యం తీసుకొని పోయారని అన్నారు, ఆదారాలతో పోలీసులకు రిపోర్టు చేసినా పట్టించు కోవటం లేదని సర్వేశు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.తన పోలం దౌర్జన్యంగా ఆక్రమించటానికి నక్కా వెంకన్నా అతని అనుచరులు కులం పేరుతో దూషించగా కేసు పెట్టినా పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోక పోవటంతోనే నా వరి పంటను ఎత్తుకు పోయా రని మేడూరి సర్వేశు ఆరోపిస్తున్నారు. తనకు న్యాయం జరగక పోతే డిఎస్పీ కార్యలయం ముందు ఆమరణ దీక్ష చేస్తానని తెలిపారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి న ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

జి.కొండూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో నృసింహా స్వామి గుట్ట పక్కన,చెరువు ఏరియా బజారు వద్ద కొత్తగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను స్థానిక ఎంపీపీ వేముల కొండ లక్ష్మీ తిరుపతమ్మ గ్రామ సర్పంచ్ మండల అరుణ, స్థానిక టీడీపీ నాయకు లతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించా రు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కొత్తగా సిమెంట్ రోడ్లు నిర్మా ణానికై నిధులు మంజూరు అయ్యాయి. సిసి రోడ్లు వేయడం పట్ల ఆ ఏరియా ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు,పజ్జూరు వెంకటేశ్వర రావు(బుల్లి), పజ్జూరు శ్రీనివాసరావు,బూరుసు శివ, పజ్జూరు రామకృష్ణ,కందుల విశ్వ కుమార్,గణపతి తదితరులు పాల్గొన్నా రు.

ఆయిల్ పామ్ సాగును పరిశీలించిన విదేశీ శాస్త్రవేత్తలు..

చల్లపల్లి/అవనిగడ్డ,నవంబర్ 15 (వార్తాప్రభ) : చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో సాగుతున్న ఆయిల్ పామ్ తోటలను ఉద్యాన శాఖ, ఉండవల్లి ఆగ్రోస్ వారి ఆధ్వర్యంలో పామ్ ఎలైట్ -సిరాడ్ కంపెనీకి చెందిన విదేశీ శాస్త్రవేత్తలు పరిశీలించారు.పామ్ ఎలైట్ -సిరాడ్ కంపెనీ తరుపున ఫ్రాన్స్ దేశానికి చెందిన మలేషియా బ్రీడర్, ఏషియా బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ నికోలస్ టర్న్ బిల్ , ఇండోనేషియాకు చెందిన ఆగ్రోనమిస్ట్ విజేయన్ , టెక్నికల్ ఎక్స్పర్ట్ వైఎన్ రంగనాయకులు ఆయిల్ పామ్ తోటలను పరిశీలించి సిరాడ్ రకం ఈ ప్రాంతానికి అనువుగా ఉండి మొక్క పెరుగుదల, పనితీరు బాగుందన్నారు.ఇటీవల వచ్చిన వరదలను తట్టుకుని ఆరోగ్యకరమైన పెరుగుదల చూపిందని సంతోషం వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు.చల్లపల్లి మండలం యార్లగడ్డలో అంతర్ పంటగా పసుపు,కంద సాగుతుండగా గణనీయమైన పెరుగుదలతో ఆయిల్ పామ్ మొక్కలు ఆరోగ్యకరమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా రైతులతో ఇష్టాగోష్టి నిర్వహించి ఆయిల్ పామ్ సాగుకు ముందుకురావాలని సూచించారు.ఉండవల్లి ఆగ్రోస్ డిజిఎం బి.హరికృష్ణ మాట్లాడుతూ సిరులు కురిపించే ఆయిల్ పామ్ మొక్కలను తమ సంస్థ ఉచితంగా అందించడంతో పాటు రైతాంగానికి పూర్తి సహకారం అందిస్తుందన్నారు.ఉద్యానశాఖ అధికారిణి జే.కీర్తిదేవ్ మాట్లాడుతూ జాతీయ నూనె గింజలు మరియు ఆయిల్ పామ్ మిషన్ పధకం క్రింద ప్రభుత్వం మొక్కలపై నూరు శాతం సబ్సిడీ ఇవ్వడంతోపాటు అంతరపంటల సాగు ,నిర్వహణ కోసం హెక్టారుకు రూ 10500ల చొప్పున నాలుగేళ్ల పాటు రైతులకు ప్రోత్సాహకంగా అందిస్తుందన్నారు.మైక్రో ఇరిగేషన్ ఏర్పాటుకు 50శాతం నుండి 90శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు.మనప్రాంత రైతులకు చల్లపల్లి మండలం వక్కలగడ్డ లోని ఉండవల్లి ఆగ్రోస్ నర్సరీలో సిరాడ్ రకం ఆయిల్ పామ్ మొక్కలు ఉచిత పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఆసక్తి ఉన్న రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిణి కీర్తి దేవ్ సూచించారు.

విద్యార్థులకు పుస్తక ప్రదర్శన

కంకిపాడు,నవంబర్ 15 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన కంకిపాడులోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గ్రామస్తులు శేషుబాబు పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు పుస్తక పఠన చేసి వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శోభనాచలునికి విశేష అర్చన

ఆగిరిపల్లి,నవంబర్ 15 (వార్తాప్రభ) : నవంబ లక్ష్మి నరసింహ స్వామి వార్ల బ్రహ్మోత్సవ మరియు కృత్తిక దీపోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి ఆధ్వర్యంలో వైఖాసన విద్యా భూషణ, ఆగమచార్య వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు పర్యవేక్షణలో,ఆర్ష విద్యాభూషణ ఆగమవాచస్పతి వేదాంతం రాజగోపాల చక్రవర్తి వార్ల యాగ్నిక నిర్వహణలో ఆలయ ప్రధాన అర్చక స్వాములు వేదాంతం శేషుబాబు, జి. రామ అనంతకృష్ణ, వేదాంతము లీలా మనోహర ప్రసాద్(తళిహస్వామి) లు స్వామివారికి విశేష అర్చన,అవ బృదోత్సవం, చక్రస్నానం, మహా పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పము, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయదాతలుగా నూజివీడు కు చెందిన ఇనుగంటి వెంకటరాజ సుధాకరరావు దంపతులు వ్యవహరించగా, సాయంత్రం స్వామి వార్లకు విశేష అర్చన, కృత్తిక దీపోత్సవం, మౌనబలి, ధ్వజావరోహణం కార్యక్రమాలకు ఆగిరిపల్లి కి చెందిన యండూరు నరసింహమూర్తి (సుబ్రహ్మణ్యం) వారి కుమారులు వ్యవహరించారు.

జి.కొండూరులో ధీమంత్ సాయి పుట్టినరోజు వేడుకలు

జి.కొండూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన జి. కొండూరు గ్రామ చెరువు సెంటర్ లో గ్రామ టీడీపీ యువత ఆధ్వర్యంలో గురువారం రాత్రి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తనయుడు ధీమంత్ సాయి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వుయ్యూరు వెంకటరమణ, రామిశెట్టి నారాయణస్వామి,చనమోలు లక్ష్మీ ప్రసన్న కుమార్ ,132వ బూత్ కమిటీ కన్వీనర్ చనమోలు నారాయణ,పరికల నవీన్, పజ్జూరు శరత్, షేక్ నాగుర్ బాబు, నాగబాబు ,కోలా స్వామి,చట్టు రవి ,రామిశెట్టి నారాయణ, జిలాని , భూక్య నాగరాజు, పోతురాజు అశోక్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

క్రీడాకారిణులను అభినందించిన మయూరి శ్యామ్ యాదవ్

గూడూరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : తిరుపతి జిల్లా, గూడూరు గురువారం సాయంకాలం బాలల దినత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు పట్టణం లోని మినీ గురుకుల విద్యాలయం నందు ఏలూరు జిల్లా చింతలపూడి నందు జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ అండర్ -14 బాలికల సింగిల్స్ మరియు డబుల్స్ కంబైన్డ్ విభాగంలో నెల్లూరు జిల్లా 4 వ స్థానం సాధించిన జట్టు క్రీడాకారిణులు బి. శ్రీలేఖ (జడ్పీ హైస్కూల్, సైదాపురం), బి.సాయి మేఘన (జడ్పీ హైస్కూల్, అత్తివరం), యస్. అంజు శ్రీ (మైకా మైనింగ్ హైస్కూల్, కలిచేడు) లను నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ సత్కరించి వారికి స్పోర్ట్స్ షూ లను బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ టెన్నికాయిట్ క్రీడను అభివృద్ధి చేయుట కొరకు 2025 సంవత్సరంలో జిల్లాలోని 5 నుండి 8 తరగతుల బాలబాలికలకు గూడూరు నందు ఉచిత కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేరి ప్రియత,అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పి. భాస్కర్, ట్రెజరర్ కె.మల్లిఖార్జున , మినీ గురుకులం పి .ఈ. టి నాగూరమ్మ మరియు మినీ గురుకుల విద్యాలయ ఉపాధ్యాయునులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ లో యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థుల ప్రతిభ

మైలవరం,నవంబర్ 15 (వార్తాప్రభ) : వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. నవంబర్ 13, 2024 బుధవారం చీరాల సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జె ఎన్ టి యు కె (JNTUK) వెయిట్ లిఫ్టింగ్ (మెన్ అండ్ విమెన్) పోటీల్లో 55 కిలోల కేటగిరి విభాగాల్లో లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఏరోస్పేస్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి యు.సాయి సంజయ్ వర్ధన్ 86 కిలోలు బరువు ఎత్తి బంగారు పతకము, 86కిలోల కేటగిరిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ ద్వితీయ సంవత్సర విద్యార్థి పి.వి.సాయిరామ్ 77 కిలోల బరువు ఎత్తి సిల్వర్ పతకము,61 కిలో ల కేటగిరిలో సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి పి.విక్టర్ 116 కిలోల బరువు ఎత్తి బంగారు పతకము, 67 కిలోల కేటగిరిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థి కె.కె.సిద్ధార్థ 127 కిలోలు ఎత్తి 1 బంగారు పతకము, 73 కిలోల కేటగిరిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ ద్వితీయ సంవత్సర విద్యార్థి టి. గోపి చంద్ 118 కిలోల బరువు ఎత్తి 1 బంగారు పతకము,109 కిలోల కేటగిరిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగ ద్వితీయ సంవత్సర విద్యార్థి డి.రామ్ కుమార్ 130 కిలోల బరువు ఎత్తి 1 బంగారు పతకము సాధించారు.అలాగే బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ రన్నర్స్ సాధించిన విద్యార్థులను ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. వి. రాజ్ కుమార్, జిమ్ కోచ్ ఎస్. నటరాజు లను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పా రావు,వైస్ ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ రెడ్డి అభినందించారు.

గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ "రావి"ని సత్కరించిన టిడిపి నాయకులు..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన రావి వెంకటేశ్వరరావు ను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్ నేతృతంలో గుడివాడ నియోజకవర్గ టిడిపి మైనారిటీ నాయకుల తో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సర్కార్ గుడివాడ పట్టణ అధ్యక్షులు షేక్ జాని షరీఫ్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ మున్వర్, ఇబ్రహీం బేగ్, కరిముల్లా, బాషా, మల్లిక, అస్మా, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబసమేతంగా మాజీ సర్పంచ్ మసిముక్కు వేణు అభినందనలు.. : ఏ.పీ. స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గ నియమితులైన ప్రియతమ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ని కుదరవల్లి టిడిపి పార్టీ గ్రామ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాల్ రావు (వేణు).. సర్పంచ్ దుర్గ లు కుటుంబ సమేతంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో నమ్మకంతో రాష్ట్ర స్థాయి పదవిని కట్టబెట్టిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ మరియు ఇతర పార్టీ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు. అదే విధంగా పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, కార్యదర్శి గొర్ల శ్రీలక్ష్మి తదితరులు రావిని అభినందించారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : గ్రామాల్లో ఉన్న సమస్యల పట్ల అధికారులు పరిష్కారానికి చొరవ చూపాలని ఎం.పీ.పీ గద్దే పుష్ప రాణి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎం.పీ.పీ గద్దె పుష్ప రాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం తొలగింపు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. అలాగే వివిధ శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించి మండలం స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఇప్పటికే అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవలసిన చర్యల పై సమీక్షించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ మండలాభివృద్ధికి జెడ్పీ నిధులు తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.వో విష్ణు ప్రసాద్, ఎం.ఏ.వో బోలెం ఆనంతలక్ష్మి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ వెంకటేశ్వరరావు, మండలం లోని ఎం.పి.టి.సీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి వారి 11 అడుగుల శివుని ధ్యాన విగ్రహ ప్రతిష్ఠ..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం, లక్ష్మీపురం గ్రామంలో వేంచేసీ యున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నూకల లక్ష్మయ్య దంపతులచే 11 అడుగుల శివుని ధ్యాన విగ్రహం (7 అడుగుల పీఠం పైన) ను వాయు ప్రతిష్ఠ కార్యక్రమం చేశారు. ఈనెల 11వ తేదీ (సోమవారం)న హుస్సేన్ పాలెం (పెడన) నుండి ఊరేగింపుగా చల్లపల్లి మీదుగా లక్ష్మీపురం శివాలయంనకు తీసుకువచ్చి ప్రతిష్ఠించుట. స్వస్తశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక శుద్ధ చతుర్దశి ది. 14న (గురువారం) ఉదయం గం. 10:15 ని॥లకు అశ్వనీ నక్షత్రయుక్త ధనుర్లగ్న పుష్కరాంశం నందు స్వామి వారిని వాయు ప్రతిష్ఠ చేయట జరిగింది. ఉదయం విగ్రహ ఆవిష్కరణ, మంటపారాధన, రుద్రహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అలాగే రాత్రి 9 గంటలకు రామాంజనేయుల యుద్ధం, హరిశ్చంద్ర నాటకం (అడవినీను నుండి ప్రారంభం) స్వామివారి సమక్షంలో జరిగింది. పై కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు, పెద్దలు అందరూ పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : 2025 -2026 సంవత్సరాలకు సంబంధించి గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై మండల పరిషత్ కార్యాలయములో రెండు రోజుల శిక్షణ లో భాగంగా ఈ రోజు అనగా 15-11-2024 శుక్రవారం సర్పంచ్ లకు, కార్యదర్శులకు, ఎంపిటిసి సభ్యులకు, సచివాలయం సిబ్బంది కి మరియు వెలుగు వి.ఓ. లకు శిక్షణ కార్యక్రమము నిర్వహించడమైనది. సదరు కార్యక్రమము ఎంపీపీ శ్రీమతి గద్దే పుష్ప రాణి గారి అధ్యక్షతన నిర్వహించడమైనది. పంచాయతీలకు ప్రభుత్వము ద్వారా వచ్చే గ్రాంటు తో గ్రామాల్లో ఏయే పనులు చేయాలి, ఎలా ఖర్చు చేసుకోవాలి అనే అంశాలపై చర్చించి ప్రణాళిక రూపొందించుకోవటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సదరు కార్యక్రమము నకు ఎంపిడివో శ్రీ బి.వై. విష్ణు ప్రసాద్, పంచాయతీ విస్తరణ అధికారి శ్రీ జి. శ్రీనివాసరావు, సెక్రటరీ లు, సచివాలయం సిబ్బంది, ఏ.పి.ఎం శ్రీ ప్రసాద్ కుమార్, వెలుగు వి.ఓ. లు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం పఠనం ప్రోత్సహించడంలో అగ్రగామి గ్రంథాలయాలు..

● వారోత్సవాల్లో రెండో రోజు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలు.. ● విద్యార్థినీ విద్యార్థులకు చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహణ..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : షా గులాబ్ చంద్ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన ను జేసీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు తాడిపత్రి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక పఠనం ను ప్రోత్సహించడంలో అగ్రగామి గా నిలిచాయి అన్నారు. వివిధ రకాల కు చెందిన విలువైన పుస్తకాలు అందుబాటులో ఉండడం అభినందనీయం అన్నారు. సైన్సు, ఆధ్యాత్మిక అదేవిధంగా కాంపిటేటివ్ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను గ్రంథాలయంలో ఆన్ డిమాండ్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు సమకూర్చడం వారికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, విశ్రాంతి గ్రంథాలయం కార్యదర్శి దుగ్గిరాల ఆనంద్ మోహన్ బోస్, సిబ్బంది మరియు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ -శాఖా గ్రంథాలయం.. : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు రెండవ రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వరరావు విశ్రాంత ఉద్యోగి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్, జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత ఉద్యోగి అవిర్నేని వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.. ముందుగా శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లి - శాఖా గ్రంథాలయం నందు.. : మండల పరిధిలోని చౌటపల్లి గ్రంథాలయ శాఖ నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు రెండో రోజు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. రెండో రోజున గ్రంథాలయంలో "పుస్తక ప్రదర్శన" ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకుడు జి రత్నచంద్ర మాట్లాడుతూ నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా పౌర గ్రంథాలయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తుందనీ తెలియజేశారు. ఇందులో భాగంగానే వారోత్సవాల్లో రెండో రోజున పుస్తక ప్రదర్శన ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

108 కలశములతో శ్రీ స్వామి అమ్మ వార్లకు పంచామృత అభిషేకం..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : పట్టణం లోని పాటిమీద జగన్నాధపురం లో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక పవిత్రోత్సవల సందర్భంగా శ్రీ స్వామివారి దేవస్థానం నందు 108 కలశములతో శ్రీ స్వామి అమ్మ వార్లకు పంచామృత అభిషేకం నిర్వహించడం జరిగినది. మరియు యాగ్నిక బ్రహ్మకులకు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు చే చిరు సత్కారం గావించబడినది. పూర్ణాహుతి సందర్భంగా శ్రీ వంకదారు శ్రీహరి రావు అర్చన దంపతుల సహకారంతో తదియారాధన ఏర్పాటు చేయడం జరిగినది.

మహా పూర్ణాహుతి కార్యక్రమం.. : గుడివాడ : స్థానిక జగన్నాధపురం (పాటి మీద) లో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక పవిత్రోత్సవములు ముగింపు సందర్భంగా శుక్రవారం మహా పూర్ణాహుతి కార్యక్రమం వేద పండితులు చే, వేదమంత్రోత్సవములతో నిర్వహించబడినదని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా "జనవాణి" కార్యక్రమం..

● జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : శుక్రవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరి నందు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ప్రతి రోజు ప్రజలు నుండి అర్జీలు తీసుకునే కార్యక్రమం జనవాణి నందు గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొని ప్రజలు వద్ద నుండి సమస్యలు పైన అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజలు సమస్యలు పరిష్కరించే విధంగా నాయకులను ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగంగా వుంది అని అన్నారు. సమస్యలు అక్కడకి అక్కడే అధికారులతో మాట్లాడి వారికీ మార్గం చూపుతూ వుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నాకు అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో విశాఖ సౌత్ నియోజకవర్గ ఇంచార్జి ప్రశాంతి, లీగల్ టీం నాయకులు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీ.కే.ఆర్, వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో 'క్యూ స్పైడర్స్" చే ప్రాంగణ ఎంపికలు..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : స్థానిక వీ.కే.ఆర్, వీ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో శుక్రవారం బెంగళూరుకి చెందిన 'టెస్ట్ యంత్రా సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనుబంద సంస్థ అయిన క్యూ స్పైడర్స్ హెచ్.ఆర్ మేనేజర్లు కనక్ష మరియు నిశ్చిత బీ.టెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు చేపట్టారు. విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, వ్రాతపరిక్ష మరియు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొనగా ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి ఐదుగురు విద్యార్థులు, కంప్యూటర్ బ్రాంచెస్ నుండి ఇరవై ఐదు మంది విద్యార్థులు మొత్తం 30 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి.ప్రసాదరావు తెలిపారు. వీరి వార్షిక జీతం ఐదు లక్షల యాభై వేల రూపాయలుగా కంపెనీ మేనేజర్లు నియామక పత్రాలను అందజేశారు. ఈ విద్యార్థులు త్వరలో సాఫ్ట్వేర్ దవలపర్లుగా బెంగుళూరులో ఉద్యోగ బాధ్యతలు చేపడతారు. నియామకం పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.నవీన్, ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్.ధనుంజయరావు, డీన్లు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి

● చంద్రగిరిలో పోలీసులకు వైసీపీ నేతల ఫిర్యాదు

చంద్రగిరి,నవంబర్ 15 (వార్తాప్రభ) : మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు మీద అసభ్య కర పోస్టులు పెట్టిన టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు మీద చర్యలు తీసుకోవాలని చంద్రగిరి లో ఆ పార్టీ నేతలు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజక వర్గ పార్టీ ఇంచార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి ఆయన సతీమణి భారతమ్మ మీద తప్పుడు రాతలు పెట్టి వైఎస్ జగన్ అభిమానుల మనసు బాధ పడేలా చేసారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి, యారాశి చంద్రశేఖర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, ప్రకాష్ రెడ్డి,కిషోర్, ఆర్ ఎస్ మస్తాన్ లు వున్నారు.

ది గుడివాడ తాలుకా ఎన్జీవో యూనిట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా విష్ణుప్రసాద్..

గుడివాడ,నవంబర్ 15 (వార్తాప్రభ) : గుడివాడ తాలుకా ఎన్జీవో యూనిట్ అధ్యక్షునిగా కెపిరావు, అసోసియేట్ ప్రెసిడెంట్గా ఎంపిడిఓ బి.వై విష్ణుప్రసాద్, కోశాధికారిగా పివిఆర్ఇ ప్రసాద్లను కోఅప్ట్ చేసుకున్నారు. ప్రస్తుతం అధ్యక్షునిగా పనిచేస్తున్న ఫరీద్భాష, కోశాధికారి గా విధులు నిర్వహిస్తున్న కె. అప్పారావు లు బదిలీపై డివిజన్ నుండి వెళ్ళడంతో వారి స్థానంలో వీరిని కో-అప్ట్ చేసుకున్నటుల కృష్ణాజిల్లా ఎన్జీవో అధ్యక్షులు ఉల్లి కృష్ణ, కార్యదర్శి ఎ. వెంకటేశ్వరరావు లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

ఎస్.వి.సి.ఈ ఐ.ఈ.ఈ.ఈ - ఎస్.బి.ఎస్ సొసైటీకి ఎమర్జింగ్ చాప్టర్ అవార్డు

తిరుపతి,నవంబర్ 15 (వార్తాప్రభ) : స్థానిక కరకంబాడి మార్గంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం మరియు ఐఈఈఈ సంయుక్త పర్యవేక్షణలో పలు సాంకేతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఐఈఈఈ - ఎస్.బి.ఎస్ చాప్టర్ కు హైదరాబాద్లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ కాంక్లేవ్ 20 24 లో ఎమర్జింగ్ స్టూడెంట్ చాప్టర్ అవార్డును బహూకరించారు. ఈ సదస్సులో భాగంగా జరిగిన అవార్డులలో ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం తృతీయ సంవత్సరం చదువుతున్న శ్రీకర్ కు ఉత్తమ స్టూడెంట్ వాలంటీర్ అవార్డు సొంతం చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డును గెలుపొందడం కళాశాలకు ఎంతో గర్వంగా ఉందని కొనియాడారు. ఈ అభినందన కార్యక్రమంలో డీన్ డాక్టర్ఆజాద్ , ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, స్టూడెంట్ విభాగ ఇంచార్జ్ షేక్ అల్లాబకాష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ చాప్టర్ ద్వారా విద్యార్థులు మరిన్ని వినూతన కార్యక్రమాలను రూపొందించి జాతీయస్థాయిలో రాణించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు.

డోకిపర్రు మహాక్షేత్రంలో కన్నుల పండువగా కోటి వత్తికా దీపోత్సవం

గుడ్లవల్లేరు,నవంబర్ 15 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం కోటి వత్తికా దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధ దంపతుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మకర్త సుధతోపాటు ఆయ నిర్వాహకులు పి. వీరారెడ్డి, విజయలక్ష్మి , కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, సుమలత, ప్రసన్న ఇతర కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు , గ్రామ ప్రజలు, భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోటి వత్తికా దీపోత్సవంలో పాల్గొన్న వారికి అవసరమైన పూజా సామాగ్రిని ఆలయ ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధ దంపతులు ఉచితంగా అందచేశారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని మహాక్షేత్రంలో శుక్రవారం ఉదయం అభిషేకం, అర్చన కైంకర్యాలు, ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహాక్షేత్రంలో వైఖానస భగవత్శాస్త్రానుసారంగా కార్తీక మాసం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కోటి వత్తికా దీపోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. మహాక్షేత్రంలో నిత్య, పక్ష, మాస, అర్ధ సంవత్సర, సంవత్సర ఉత్సవాలు ఆలయ ధర్మకర్తలు నిర్వహిస్తున్నారు. కార్తీక పౌర్ణమి, వరలక్ష్మి వ్రతం వంటి ప్రత్యేక రోజుల్లో దేశం, రాష్ట్రంతోపాటు ప్రత్యేకంగా డోకిపర్రు పరిసర ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి, పంటలు అభివృద్ధి చెందాలని పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. కార్తీక మాసంలో శివుడు, విష్ణువును ప్రత్యేకంగా ఆరాధిస్తుంటారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ ఎవరికి వారు తమ తమ గృహాల్లో ప్రత్యేకంగా దీపారాధన చేస్తుంటారు. కార్తీక పౌర్ణమి రోజున తమ ఇష్ట దైవాన్ని స్మరించుకుంటూ ఆయంలో కార్తీక దీపాన్ని ఒకసారి వెలిగిస్తే ప్రతిరోజూ వెయ్యి దీపాలు వెలిగించినంత పుణ్యం వస్తుందని ఆల య పూజారులు , వేద పండితులు వివరించారు. ఇలా చేయటం వల్ల భక్తులకు అష్ట ఐశ్వర్యలు సిద్ధిస్తాయని వేద పండితులు వివరించారు.కార్తీకమాసం అంటే దీపం. దీపం అంటే దైవస్వరూపం. కార్తీక మాసంలో ఒక్క దీపం వెలిగించినా కోటిదీపాలు వెలిగించినట్లే. అందువల్లే కోటి వత్తికా దీపోత్సవాన్ని కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ఒక్కో ప్రమిదలో 365 వత్తులతో దీపోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. . కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అంకరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188